జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 26 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 110 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ద్వాదశి - 22:25:07 వరకు నక్షత్రంవిశాఖ - 19:16:51 వరకు కరణంబవ - 09:17:01 వరకు, బాలవ - 22:25:07 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధ - 11:38:20 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పాస్‌పోర్టు ఫీజులు భారీగా పెంచిన కేంద్రం

### జూలై 1నుంచి కొత్త ఫీజులు అమలు

న్యూఢిల్లీ,జూన్25(ప్రజాజ్యోతి): కేంద్రం తాజాగా పాస్‌పోర్టు ఫీజులను పెంచింది. కొత్త ఫీజులు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్రం ప్రకటన ప్రకారం, 18 ఏళ్లు పైబడిన వారు కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) లేదా పాస్‌పోర్టు రీఇష్యూ కోసం ఇకపై రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఫీజు రూ.1,500గా ఉండేది. ఇక తత్కాల్ పథకం కింద ఇదే పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకునే

మిగతా1 2లో..

## గ్యాస్ వినియోగదారులకు గుడ్‌న్యూస్..

### ఎల్‌పీజీ సరఫరాపై ఆంక్షలు ఎత్తివేత

న్యూఢిల్లీ,జూన్25(ప్రజాజ్యోతి): దేశంలో వాణిజ్య, పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎల్‌పీజీ (న్యా+) సరఫరాపై ఉన్న అన్ని రకాల ఆంక్షలను తక్షణమే ఎత్తివేసింది. గృహేతర ప్యాకేజ్డ్ ఎల్‌పీజీ సరఫరాపై గతంలో విధించిన రంగాల వారీ పరిమితులను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్-అమెరికా ఉద్రిక్తతల తర్వాత తలెత్తిన అంతర్జాతీయ సంక్షోభానికి ముందు ఎలాంటి

మిగతా 2లో..



# వణికిన ఇరుదేశాలు

వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు

నేలమట్టం అయిన భారీ భవనాలు, భవన సముదాయాలు

- ప్రాథమిక సమచారం మేరకు 164 మంది మృతి
- మృతుల సంఖ్య లక్ష వరకు చేరొచ్చని అంచనా
- శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్
- ప్రాణనష్టం భారీగా ఉండొచ్చంటున్న జియలాజికల్ సర్వే
- ప్రజలు ఇళ్లను వదిలి బయటకు రావాలని పిలుపు
- నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

కారకాస్,జూన్25(ప్రజాజ్యోతి): వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 164మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు

మిగతా 2లో..

## గూగుల్ ముందే హెచ్చరికలు

స్మార్ట్ ఫోన్లకు అలర్ట్‌లు పంపిన గూగుల్

సోషల్ మీడియాలో స్క్రీన్ షాట్లు ప్రత్యక్షం

కారకస్,జూన్25(ప్రజాజ్యోతి): వందేళ్లలోనే ఎన్నడూ చూడని ప్రకృతి విపత్తుతో వెనెజువెలా దేశం అల్లాడి పోతోంది. వరుసగా రెండు శక్తిమంతమైన భూకంపాల ధాటికి అనేక భవనాలు నేలమట్టమై లక్షలాది మంది ప్రజలు వీధినపడ్డారు. కాగా.. ఈ భూకంపాలు సంభవించడానికి కొన్ని క్షణాల ముందు గూగుల్ పలు స్మార్ట్‌ఫోన్లకు దీని గురించి అలర్ట్‌లు పంపించినట్లు తాజాగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్లను నెటిజన్లు సోషల్ మీడియా లో పంచుకుంటున్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ అలర్ట్‌లు వచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత కాసేపటికే భూకంపాలు సంభవించాయి.

మిగతా 2లో..

# జల వివాదాలను పరిష్కరించుకుందాం




- పంచాయితీలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం
- తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి
- మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి
- కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి
- తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి
- మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

బళ్లారి,జూన్25(ప్రజాజ్యోతి): తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగుతున్నాం.

మిగతా 2లో..

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోందని చెప్పారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలను తుంగభద్ర తీరుస్తుందన్న ఆయన తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత అని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

- రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు
- మూడు రాష్ట్రాల సీఎంలు కలసి ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్
- ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్

బళ్లారి,జూన్25(ప్రజాజ్యోతి): కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక

మిగతా 2లో..

# 4.53 లక్షల కోట్ల పెట్టుబడులు

- దేశంలో అమెజాన్ పెట్టుబడుల వెల్లువ
- మోదీతో అమెజాన్ సీఈఓ జాస్సీ భేటీ
- యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు!



న్యూఢిల్లీ,జూన్25(ప్రజాజ్యోతి): భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు సిద్ధమైంది అమెరికాకు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్. 2026 నుంచి 2030 మధ్య కాలంలో భారత్‌లో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు గురువారం ప్రకటించింది. అలాగే 2030 నాటికి దేశంలో ఏఐ (ూా×), క్లౌడ్ మౌలిక

మిగతా 12లో..

## ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు

- బకాయిలపై ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న
- ప్రైవేట్ యాజమాన్యాలకు స్వల్ప ఊరట

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టు లో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే విధించింది. మంగళవారం వరకు స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ హైకోర్టు పలు వ్యాఖ్యలు చేసింది.

మిగతా 12లో..




# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

- కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభం
- రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులే కీలకం
- అందుకే వారి సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్రాభివృద్ధి కోసం ఉద్యోగులు కష్టపడాలి
- పన్నులు ఎగవేసే వారిని పట్టుకని వసూలుచేయాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- రవీంద్రభారతి వేదికగా బీమాపథకం ప్రారంభించిన సీఎం

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రూ.1 కోటి ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో ఉద్యోగులదే కీలకపాత్ర అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీమా పథకాన్ని

మిగతా 2లో..

## సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

ఇది రాజ్యాంగబద్ధ ప్రక్రియ మాత్రమే

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

మిగతా 12లో..

## భట్టితో మేఘాలయ సిఎం భేటీ

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): అధికారిక పర్యటనలో భాగంగా హైదరాబాద్ వచ్చిన మేఘాలయా ముఖ్యమంత్రి సీ.కే. సంగ్మా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ కు వచ్చిన మేఘాలయా ముఖ్యమంత్రి సంగ్మాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పథకాలను వివరించారు. అలాగే సంగ్మా బుధవారం సిఎం రేవంత్‌తోనూ భేటీ అయ్యారు.



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

స్పీకర్ తీర్పు కాపీలను సమర్పించాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్‌ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని

మిగతా 12లో..



## ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

రూ కోటి 25 లక్షల ఉచిత ప్రమాద బీమా

విమాన ప్రమాదమైతే 3 కోట్ల వరకు రక్షణ

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికీ వర్తింపు

దేశ చరిత్రలోనే తొలిసారి 'క్యాష్‌లెస్' హెల్త్ కార్డ్స్

ఒకటో తేదీనే జీతాలు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,జూన్25(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం లోని క్యాబినెట్ ఉద్యోగుల సంక్షేమం కోసం దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సరికొత్త ఉచిత బీమా పథకాన్ని ఆమోదించిందని ఆయన వెల్లడించారు. ఈ పథకం ద్వారా అటు ప్రభుత్వంపై కానీ, ఇటు ఉద్యోగులపై కానీ ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా, బ్యాంకులతో మాట్లాడి ఈ భారీ బీమా రక్షణను కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ అద్భుతమైన బీమా పథకం ద్వారా సాధారణ ప్రమాదాల్లో మరణిస్తే రూ. కోటి 25 లక్షలు, అదే విమాన ప్రమాదం జరిగితే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు బీమా పరిహారం అందుతుందని భట్టి విక్రమార్క వివరించారు. 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఉద్యోగులకు రూ. 10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తూ

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతాలకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేవాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్–ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్–ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ట స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత రిఫైనరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

## పాస్‌పోర్టు ఫీజులు భారీగా పెంచిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

వారి ఫీజు రూ.3,500 నుంచి రూ.5 వేలకు పెరిగింది. 60 పేజీల పాస్‌పోర్టు ఫీజు కూడా రూ.2 వేల నుంచి రూ.3,500కు పెరిగింది. తత్కాల్ పథకం కింద ఈ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఇకపై రూ.6 వేలు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఫీజు రూ.4 వేలుగా ఉండేది. పాస్‌పోర్టు పోగొట్టుకున్న సందర్భాల్లో కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) కోసం ఇకపై రూ.5 వేలు చెల్లించాలి. తత్కాల్ స్కీమ్‌లో బుక్ చేసుకుంటే రూ.7,500 చెల్లించాల్సి ఉంటుంది. 60 పేజీల పాస్‌పోర్టు విషయంలో ఈ ఫీజులు వరుసగా రూ.6 వేలు, రూ.8,500 వేలకు పెరిగాయి. 18 ఏళ్ల పిల్లలకు కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) ఫీజు రూ.1,750గా నిర్ణయించింది. తత్కాల్ పథకం కింద ఈ పాస్‌పోర్టు కోసం ఇకపై రూ.4,250 చెల్లించాల్సి ఉంటుంది. మైనర్లు పాస్‌పోర్టు పోగొట్టుకున్న సందర్భాల్లో కొత్త పాస్‌పోర్టు కోసం రూ.4,250, తత్కాల్ స్కీమ్ కింద ఇదే పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకుంటే రూ.6,750 చెల్లించాల్సి ఉంటుంది. మేరకు విదేశాంగ శాఖ పాస్‌పోర్టు నిబంధనలకు మార్పులు చేసింది. 2012లో చివరిసారిగా కేంద్రం పాస్‌పోర్టు ఫీజులను సవరించింది. సాధారణ విధానంలో దరఖాస్తు చేసుకుంటే 45 రోజుల్లోపు పాస్‌పోర్టు జారీ అవుతుందన్న విషయం తెలిసిందే. తత్కాల్ విధానంలో ఇంతకంటే త్వరగా పాస్‌పోర్టు పొందే అవకాశం ఉంది.

## గూగుల్ ముందే హెచ్చరికలు

మొదటిపేజీ తరువాయి..

అధునాతన స్మార్ట్‌ఫోన్లలో యాక్సిలరోమీటర్ అనే పరికరం ఉంది. సాధారణంగా ఇది ఒక సెన్సార్. మీరు ఫోన్‌ను అడ్డంగా పట్టుకున్నప్పుడు స్క్రీన్‌ను ఆటోమేటిక్‌గా తిప్పుతుంది. అయితే, దీని వల్ల మరో ఉపయోగం కూడా ఉంది. ఈ సెన్సార్ కంపనాలను కూడా గుర్తించి కొలవగలదు. మనం ఉంటున్న ప్రాంతంలో భూమి నుంచి వెలువడే వైబ్రేషన్స్‌ను ఇది సేకరిస్తుంది. ఇవి భూకంపానికి దారితీసేంత బలంగా ఉంటే.. వెంటనే గూగుల్ ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్ సిస్టమ్‌కు సిగ్నల్ పంపిస్తుంది. సుమారుగా ఏ ప్రాంతంలో భూకంపం వచ్చే అవకాశం ఉందో కూడా చెబుతుంది. ఒక స్మార్ట్‌ఫోన్ నుంచి ఈ సిగ్నల్ అందిన వెంటనే.. గూగుల్ సర్వర్ ఆ ప్రాంతంలోని మిగతా ఫోన్లలోని యాక్సిలరోమీటర్లను పరిశీలిస్తుంది. అత్యధిక ఫోన్లు ఇలాంటి ప్రకంపనలే గుర్తిస్తే.. వెంటనే భూకంపం వస్తుందని అంచనా వేసి ఆ ప్రాంతానికి అలర్ట్స్ పంపిస్తుంది. ఈ ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ ఫీచర్ ఉన్నట్లు గూగుల్ తెలిపింది. సాధారణంగా భూకంపం అనేది ఒక్కసారిగా వచ్చే కుదుపు కాదు. తరంగాల రూపంలో సంభవిస్తుంది. తొలుత ప్రైమరీ వేవ్స్ వస్తాయి. ఇవి సెకనుకు ఆరు కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఆ తర్వాత సెకండరీ వేవ్స్ వస్తాయి. ఇవి సెకనుకు 3-4 కిలోమీటర్ల వేగంతో పయనిస్తాయి. భూకంపం వల్ల జరిగే అత్యధిక నష్టానికి ఈ తరంగాలే కారణం. ఇక, మన స్మార్ట్‌ఫోన్లు గుర్తించేవి ప్రైమరీ వేవ్స్‌నే. ఇవి రాగానే సర్వర్‌కు సిగ్నల్ ఇస్తాయి. అందువల్ల.. సెకండరీ వేవ్స్ రావడానికి ముందే గూగుల్ సర్వర్లు సమాచారాన్ని సేకరించి అలర్ట్ ఇవ్వడానికి సమయం లభిస్తుందని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. భూకంప తీవ్రతను అంచనా వేసినదాని బట్టి.. ఆండ్రాయిడ్ ఫోన్లు రెండు రకాల అలర్ట్‌లు ఇస్తుంటాయి. ఒకటి 'బి అవేర్ అలర్ట్'. ఇది తక్కువ తీవ్రతతో ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఇచ్చే సిగ్నల్.

# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

మొదటిపేజీ తరువాయి..

గురువారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, ప్రమాద బీమా పథకాన్ని తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించామన్నారు. 45 మంది కార్మికుల కుటుంబాలకు బీమా సాయం అందించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ఉద్యోగుల సమస్యలు, వారి అవసరాలు తనకు బాగా తెలుసని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.తాను దొరను కాదని, ప్రజల మధ్య నుంచి ఎదిగిన వ్యక్తినని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. మంత్రివర్గానికీ తానే మేస్త్రీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరు అవహేళన చేసినా పట్టించుకోనని, రేవంతన్నగా పిలిపించుకోవడమే తనకు ఇష్టమని చెప్పారు. పదవులు, హోదాలు మారొచ్చుగానీ ప్రజలతో తన అనుబంధం ఎప్పటికీ మారదని స్పష్టం చేశారు. అలాగే గత పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 10వ తేదీ వరకు కూడా జీతాలు అందని పరిస్థితి ఉండేదని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 1 నుంచి ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులు ప్రమాదంలో చనిపోతే కోటిన్నర బీమా ఇస్తామని ప్రకటించిన సీఎం.. ఆదిశగా ముందడుగు వేశారు. బ్యాంకులను ఒప్పించి బీమా ఎంఓయూపై సంతకం చేశారు.ఈ బీమాతో 15 లక్షల మంది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ఈ బీమా వర్తించనుంది. తొలుత సింగరేణి సంస్థలో ఈ బీమాను ప్రారంభించారు. ఇప్పటికే 45 మంది సింగరేణి కార్మికులు చనిపోతే కోటిన్నర బీమా చెల్లించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు కోటిన్నర బీమా అమలులో డిప్యూటీసీఎం భట్టి కృషి ఎంతో ఉందన్నారు. ఉద్యోగులంతా ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు.. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలుత ఈ బీమా అమలుపై అనేక సందేహాలున్నా.. తర్వాత ఉద్యోగులకు సంక్షేమమే లక్ష్యంగా ఎంతో కసరత్తు చేశామన్నారు. బ్యాంకర్లను ఒప్పించి ఈ బీమాను కల్పించామన్నారు సీఎం. మరోవైపు విమాన ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగులకు రూ.3కోట్ల బీమా కల్పిస్తున్నామని చెప్పారు.

రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఉద్యోగులు నడుం బిగించాలని సీఎం పిలుపునిచ్చారు. ఉద్యోగులంతా రోజుకు ఒక గంట అదనంగా పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొందరు పన్నులు కట్టకుండా తప్పించుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్యాక్స్ బకాయిలను కఠినంగా వసూలు చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వ తీరుపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత పాలకులు అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, గతంలో 11 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.5 శాతానికి తగ్గించగలిగామని వివరించారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం మండిపడ్డారు. 'మూసీ నది పునరుజ్జీవనం చేద్దామంటే నా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు చేపడితే తప్పా? మెట్రో విస్తరణ చేద్దామన్నా, ఆర్ఆర్ఆర్ తెస్తామన్నా వద్దే వద్దని అడ్డుపడుతున్నారు. తమకు ఓట్లు వేయని ప్రజలు ఉంటే ఏంది, పోతే ఏంది అనే రీతిలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు' అని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# వణికిన ఇరుదేశాలు

మొదటిపేజీ తరువాయి..

అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది.

మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి. వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు.ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

# జల వివాదాలను పరిష్కరించుకుందాం

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించక పోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పీల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిందం విశేషం. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా



హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.

## గ్యాస్ వినియోగదారులకు గుడ్‌న్యూస్..

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులు ఉండేవో.. ఇప్పుడు ఎల్‌పీజీ సరఫరా మళ్లీ అదే యధాస్థితికి చేరుకుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రభుత్వం ఆంక్షలను సడలించడంతో సంక్షోభం ప్రారంభంలో నిలిచిపోయిన బల్క్ ఎల్‌పీజీ సరఫరాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా పునఃప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వీటిని సంక్షోభానికి ముందున్న వినియోగంలో 50 శాతానికి పునరుద్ధరించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల హోటళ్లు, పరిశ్రమలు, భారీ వాణిజ్య సంస్థలకు ఇంధన లభ్యత పెరిగి భారీ ఉపశమనం కలగనుంది.అంతర్జాతీయ సంక్షోభ సమయంలో దేశీయంగా ఎల్‌పీజీ కొరత రాకుండా చూసేందుకు చర్యలు చేపట్టింది. ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గతంలో నిత్యావసర వస్తువుల చట్టం కింద ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఆదేశాల ప్రకారం.. రిఫైనరీల నుండి వచ్చే జ3-జ4 (ప్రొపేన్ -- బ్యూటేన్) స్ట్రీమ్‌లను కేవలం ఎల్‌పీజీ ఉత్పత్తికి మాత్రమే ఉపయోగించాలనే నిబంధన విధించింది. దీనికోసం పెట్రోకెమికల్ మరియు ఇతర అనువర్తనాల నుండి ఆ స్ట్రీమ్‌లను పూర్తిగా ఎల్‌పీజీ వైపు మళ్లించారు. ప్రస్తుతం దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తి గణనీయంగా మెరుగుపడటంతో పాటు, విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఎల్‌పీజీ కార్గోలు కూడా దేశానికి చేరుకుంటున్నాయి. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో, ఎల్‌పీజీ పూల్‌లో జ3-జ4 స్ట్రీమ్‌ల వినియోగాన్ని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ఇకపై ఆ స్ట్రీమ్‌లను యధావిధిగా పెట్రోకెమికల్స్ మరియు ఇతర కీలక పారిశ్రామిక రంగాల అవసరాలకు ఎక్కువగా కేటాయించనున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం పూర్తిగా వాణిజ్య, పారిశ్రామిక ఎల్‌పీజీ, పెట్రోకెమికల్ రంగానికి మాత్రమే వర్తిస్తుంది. దీనివల్ల సామాన్య ప్రజలు ఇళ్లలో ఉపయోగించే గృహ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని, అలాగే వాటి ధరలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడబోదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి.


తెలంగాణ ప్రభుత్వం

ఫారం-6

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ), నాగర్‌కర్నూల్ జిల్లా

**ప్రాథమిక ప్రకటన**

భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

నెం. G2/808/2026 తేది: 12.06.2026
గెజిట్ నెం. 95/2026

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలములోని పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.2.28½ గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-73 (MJR-16/Minor/L-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు.2.28½ గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-73 (MJR-16/Minor/L-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : పోతిరెడ్డిపల్లి మండలం : వంగూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /ఆబికారీ /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 68 | పట్టా | మెట్ట | 0.05½ | చికొంద్రపర్వతాలు తండ్రి:మల్లయ్య (0.05½) జిల్లెల్ల లింగమ్మ భర్త: లక్ష్మయ్య చికొండ రాము తండ్రి: జంగయ్య చికొండ దర్మయ్య తండ్రి: పర్వతాలు చికొంద్ర వెంకటమ్మ భర్త: పర్వతాలు చికొంద్ర శ్రీశైలం తండ్రి: పర్వతాలు లింగారెడ్డి శ్రీనివాసులురెడ్డి తండ్రి : వెంకటేశ్వర్‌రెడ్డి చికొంద్ర బంగారమ్మ భర్త: జంగయ్య ఇరిగేషన్ ప్రాజెక్టు | 65 | 74 | 67 | 69 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 65 | పట్టా | మెట్ట | 0.19½ | కెంగురి చిన్నయ్య తండ్రి: రాములు (0.08½) ఎల్మనిరంజన్ తండ్రి: సత్యనారాయణ (0.11) చికొంద్ర రేణుక భర్త:రాములు చికొండమల్లేష్ తండ్రి:పర్వతాలు యల్కపర్వతాలు తండ్రి:నరసింహ్మ జిల్లెలపర్వరాములు తండ్రి:లక్ష్మయ్య పస్పునూరువెంకటనారాయణ తండ్రి: లక్ష్మినర్సు | 60 | 78 | 66 | 69 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 60 | లావుణి పట్టా | మెట్ట | 0.13½ | యల్క కృష్ణయ్య తండ్రి: నర్సింహ్మ (0.10) పానుగంటి దుర్గమ్మ భర్త: నర్సింహ్మ (0.03½) పుట్ట సత్యనారాయ్య తండ్రి: రాములు ప్రభుత్వ భూమి | 61 | 65 | 59 | 64 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 61 | పట్టా | మెట్ట | 0.20½ | రాములు తండ్రి: పెంటయ్య (0.16½) మారాల రవికుమార్ తండ్రి : ఎల్లయ్య(0.04) సామ నిరంజన్ తండ్రి : వెంకటయ్య తంగెళ్ల స్వామి తండ్రి: జంగయ్య తంగెల్ల వరుణ్ తండ్రి: నాగరాజు టి.చందు తండ్రి: నాగరాజు గుద్దేటి ధామోదర్‌రెడ్డి తండ్రి: నారాయణరెడ్డి మారాల బాలమ్మ భర్త: ఎల్లయ్య | 57 | 60 | 59 | 62 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 62 | పట్టా | మెట్ట | 1.09½ | గుద్దెటి తిర్మతిరెడ్డి తండ్రి: రాంరెడ్డి (0.25) గుద్దటి కృష్ణారెడ్డి తండ్రి: రామ్‌రెడ్డి (0.12) గుద్దటి సునంద భర్త: దామోదర్‌రెడ్డి (0.12½) గుద్దటి వెంకటరెడ్డి తండ్రి: నారాయణరెడ్డి | 56 | 64 | 61 | 47 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 2.28½ | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి.,నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51 తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయిపును ఇవ్వడము జరిగినది.

సం/-.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్

సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO:360/LA/PP/Advt/Pub/2026-27

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు : ఏఈఓ స్రవంతి



**నేరడిగొండ, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామ రైతు వేదికలో రైతుల సమక్షంలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఏఈఓ) స్రవంతి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ రైతులకు పలు కీలక సూచనలు చేశారు.

రైతులందరూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని, నాణ్యమైన విత్తనాలతో పంటలు వేస్తే ఆశించిన స్థాయిలో మంచి లాభాలు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ నాసిరకం విత్తనాలతో పంటలు వేసినట్లయితే దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాబట్టి, రైతులెవరూ నాసిరకం విత్తనాలను వాడకూడదని, నాణ్యమైన విత్తనాల ద్వారానే పంట దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. పరిమితంగానే ఎరువుల వాడకం: పంటలకు ఎరువులు వేసేటప్పుడు పరిమితికి మించి వాడకూడదని ఏఈఓ తెలిపారు. పంటకు ఎంత అవసరమో అంతే మోతాదులో ఎరువులను వేయాలని, అధికంగా వాడితే పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా పంటకు నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి తిరుమల ఫెర్టిలైజర్స్ అండ్ సన్నీ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ శారద, అలాగే కుప్టి, కుమారి, గాజులి, గాంధారి, తార్నం (కే) గ్రామాలకు చెందిన రైతులు బాధ వెంకటరమణ, వి వినోద్, బి రమణ, ఎరేకర్ గణేష్, ఆనందం పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి

– ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

– డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య సంస్థల్లో అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. గురువారం ఆయన మంచిర్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాలిటివ్ కేర్ సెంటర్ మరియు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లను ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, స్పెషలిస్ట్ వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణులు, శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు, తీసుకుంటున్న జాగ్రత్తలు, సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని హెల్ప్ డెస్క్ సేవలు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, గర్భిణులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే నెలలో కేంద్రంలో మొత్తం 342 ప్రసవాలు జరిగాయని, అందులో 137 సాధారణ ప్రసవాలు, 205 సిజేరియన్ ప్రసవాలు నమోదయ్యాయని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు గర్భిణులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, మాతా శిశు సంరక్షణ కార్డులను నమోదు చేసి పంపించాలని, అలాగే హైరిస్క్ గర్భిణుల వివరాలను హెల్ప్ డెస్క్‌కు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. కేంద్రంలో స్త్రీ వైద్య నిపుణులు, శిశు వైద్య నిపుణులు అందిస్తున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలిటివ్ కేర్ సెంటర్‌లో క్యాన్సర్ రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌తో సమీక్షించారు. రోగులకు అందిస్తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ నరేందర్ రాథోడ్ అక్కడ అందిస్తున్న సేవలు, పరీక్షల విధానాన్ని పరిశీలించారు. డాక్టర్ సృజన, తెలంగాణ డయాగ్నస్టిక్ మేనేజర్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్లతో సమావేశమై వివిధ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల నుంచి వచ్చే రక్త నమూనాలు, ఇతర పరీక్షలను పరిశీలించి వాటి ఫలితాలను సంబంధిత రోగులు, వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో అందజేస్తున్న తీరును పరిశీలించారు. డెంగ్యూ నిర్ధారణకు ఉపయోగించే ఎలిసా యంత్రాన్ని కూడా పరిశీలించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా ప్రజలకు ఉచితంగా 72 రకాల వైద్య పరీక్షలు అందిస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, శ్రీమతి రాజమణి, నర్సింగ్ ఆఫీసర్ సూపరింటెండెంట్, నర్సింగ్ అధికారులు, వైద్య సిబ్బంది, హెల్ప్ డెస్క్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.





## సర్పంచ్ చొరవ - పాఠశాలలో తీరిన తాగునీటి కష్టాలు





**నేరడిగొండ, జూన్ 25 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఇందులో భాగంగానే వెంకటాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారానికి స్థానిక సర్పంచ్ రూపావత్ వెంకట్రామ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. స్కూల్ ఆవరణలో నూతన బోరు బావి తవ్వకం పనులను ఆయన గురువారం ప్రారంభించారు. విద్యార్థులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజల నుంచి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. బోరు తవ్వకం పనులను ప్రారంభించే ముందు గ్రామ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ బోరు తవ్వే యంత్రం (నల్లబావి) ద్వారా పనులను ముమ్మరంగా చేపట్టారు. ఈ బోరు బావి అందుబాటులోకి రావడం ద్వారా పాఠశాల విద్యార్థులకు సంవత్సరం పొడవునా తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్ వెంకట్రామ్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సో ల్జర్‌గా

# సమాజ రక్షణలో భాగ స్వామి కావాలి

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ – గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి

– నార్కో టెర్రరిజాన్ని అణచి వేయడంలో యువత కీలక పాత్ర పోషించాలి

– డ్రగ్స్ వ్యసనాల వల్ల యువత భవిష్యత్తు, కుటుంబాలు, దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటాయని అవగాహన

– విద్యార్థులతో కలిసి సామూ హిక భోజన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

– ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని విద్యార్థులు విద్యాభ్యాసంలో రాణించాలని సూచన

– తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అ ప్గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూని యర్ కళాశాలలో డ్రగ్స్ వ్యతి రేక అవగాహన కార్యక్రమం







**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి) :** జూన్ 26 అంతర్జాతీయ మా దకద్రవ్యాల వ్యతిరేక దినో త్సవం సందర్భంగా జిల్లా పో లీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అవగాహన కార్యక్ర మాలలో భాగంగా గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని తె లంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రే డెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అ వగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా వ్యవహరిస్తూ మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామి కావాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మా దకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాల ని, మత్తు వ్యసనాల బారిన పడిన వారిని సమాజంలో తిరిగి సాధారణ జీవితానికి తీ సుకురావడం ప్రతి ఒక్కరి బా ధ్యత అని తెలిపారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తు లకు డీ–అడిక్షన్ సెంటర్ల ద్వా రా చికిత్స అందించి వారిని ఆరోగ్యవంతమైన జీవితంలో కి తీసుకురావడానికి ప్రభు త్వం, పోలీసు శాఖ కృషి చే స్తున్నట్లు పేర్కొన్నారు. యు వత లక్ష్యాలు, ఆశ యాలపై దృష్టి పెట్టకుండా మత్తు పదా ర్థాల వైపు మళ్లితే వారి భవి ష్యత్తు ప్రమాదంలో పడుతుం దని హెచ్చరించారు. నార్కోటె ర్రరిజం ద్వారా దేశ వ్యతిరేక శక్తులు యువతను తప్పుదో వ పట్టించి సమాజాన్ని బల హీనపరిచేందుకు ప్రయత్నిస్తు న్నాయని, అలాంటి శక్తులను అ ణచివేయడంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు అప్ర మత్తంగా ఉండాలని సూచిం చారు. దేశ అభివృద్ధికి యువ త శక్తి ఎంతో ముఖ్యమని, డ్ర గ్స్ రహిత సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలు పునిచ్చారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వి నియోగానికి పాల్పడిన వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సాగు చేస్తున్న వారి వివరాలు గుర్తించి సంబంధిత ప్రభుత్వ శాఖలకు నివేదించ డం ద్వారా ప్రభుత్వ పథకాల అర్హత లపై కూడా చర్యలు తీ సుకునే అవకాశం ఉంటుంద ని వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత ల క్ష్యాలను నిర్దేశించుకుని పోటీ ప్రపంచంలో రాణించే విధంగా విద్యాభ్యాసం కొనసాగించా లని, చెడు అలవాట్లకు దూ రంగా ఉండి తల్లిదండ్రులు, ఉ పాధ్యాయుల ఆశయాలను నె రవేర్చాలని సూచించారు. కా ర్యక్రమం అనంతరం విద్యార్థు లతో కలిసి సామూహిక భోజ న కార్యక్రమంలో పాల్గొన్న జి ల్లా ఎస్పీ, కళాశాల భోజనశా ల, విద్యార్థులకు అందజేస్తు న్న ఆహార నాణ్యతను పరిశీ లించి వారి సమస్యలను అడి గి తెలుసుకున్నారు. అంత కు ముందు విద్యార్థులతో కలిసి డ్రగ్స్‌కు నో -- జీవితానికి యె స్", గంజాయి రహిత ఆదిలా బాద్" అనే నినాదాలతో ప్రతి జ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల క లిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక నష్టాలపై అవగా హన కల్పిస్తూ విద్యార్థుల సం దేహాలకు సమాధానాలు ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి. సునీల్ కుమార్, ఎస్సై సంజయ్, క ళాశాల ప్రిన్సిపాల్ మారుతి శర్మ, సిబ్బంది రాజేంద్ర ప్రసా ద్, యోగేష్ దీక్షిత్, అధ్యాప కులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌ను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం








– జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి) :** మాదకద్రవ్యాల ముప్పు నుం డి యువతను రక్షించుకోవడా నికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా క లెక్టర్ రాజర్షి షా పిలుపు ని చ్చారు. గురువారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో 'మిషన్ పరివర్తన్ – నషా ముక్త్ భారత్ సప్తాహ్' కార్యక్ర మంలో భాగంగా జిల్లా పరిష త్ సమావేశ మందిరంలో ని ర్వహించిన అవగాహన కార్య క్రమానికి మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష తో కలి సి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అంతకుముందు స్థానిక ఇందిరా ప్రియ దర్శి ని స్టేడియం నుండి జడ్పీ స మావేశ మందిరం వరకు నిర్వ హించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిం చి పాల్గొన్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనానికి బానిసైతే బంగా రు భవిష్యత్తు చిన్నాభిన్నం కా వడమే కాకుండా కుటుంబా లు రోడ్డున పడతాయని ఆవే దన వ్యక్తం చేస్తూ, బాధితుల ను మార్చేందుకు 'డవ్' స్వ చ్ఛంద సంస్థ, రిమ్స్ ఆసుపత్రి వేదికగా డీ–అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో పట్టు బడితే రైతు భరోసా, రుణమా ఫీ వంటి ప్రభుత్వ సంక్షేమ ప థకాలను పూర్తిగా నిలిపివేస్తా మని, ఇప్పటికే పలువురు నిం దితులకు లబ్ధిని నిలిపివేశార ని చేశామని స్పష్టం చేశారు. గతంలో ఉన్న నక్సలిజం కం టే ప్రస్తుతం డ్రగ్స్ మహమ్మారి రూపంలోనే పెద్ద ముప్పు పొం చి ఉందన్న డీజీపీ మాటలను ఆయన గుర్తుచేశారు. దీనిని అడ్డుకునేందుకు గ్రామ స్థాయి లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఆరో గ్య పాఠశాల విధానంలో భా గంగా ప్రతి గురువారాన్ని డ్రగ్స్ వ్యతిరేక అవగాహన దినంగా కేటాయించామన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల ప్రవర్తన ను గమనిస్తూ, అవసరమైతే పోలీస్, సంక్షేమ శాఖల ద్వా రా కౌన్సిలింగ్ ఇప్పించాలని, జిల్లాను డ్రగ్స్ రహితంగా మా ర్చేందుకు అందరూ కలిసికట్టు గా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం నషా ము క్త్ భారత్ భాగంగా నిర్వహిం చిన వివిధ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసి, డవ్ పు నరావాస కేంద్రంలో మార్పు పొందిన బాధితుల కుటుం బాలను కలెక్టర్ సన్మానించా రు. ఈ కార్యక్రమం, ర్యాలీలో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అ ధికారి మిల్కా, వైద్యారోగ్య శా ఖ అధికారి సాధన, కౌన్సి లర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పట్ట ణ తహసీల్దార్ శ్రీనివాస్, డి ప్యూటీ తహసీల్దార్ ఇస్తారి, సూపర్వైజర్ యజ్వేందర్, బిఎల్ఓ నివేదిత, తదితరు లు యువత, విద్యార్థులు, అంగన్వాడిలు, స్వచ్ఛంద సం స్థ ప్రతినిధులు, పట్టణ ప్రము ఖులు, తదితరులు పాల్గొన్నా రు.

## సోయం బాపూరావుని సన్మానించిన గేర్జం యూనిటీ యూత్ అసోసియేషన్ సభ్యులు





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావుని తన క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ మండలంలోని గేర్జమ్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం తమ గ్రామంలో ఉన్న సమస్యలను వివరించి ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేశారు.

## మహాలక్ష్మి దేవాలయ ఆదాయం నుండి గ్రామాభివృద్ధికి వాటా కేటాయించాలి

– ఆలయ ఈవోని కోరిన గ్రామస్థులు



**జన్నారం, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చింతగూడ గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీదేవి దేవస్థానం ఆలయ ఆదాయం నుండి గ్రామాభివృద్ధికోసం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీకి వాటా కేటాయింపు జరుపాలని చింతగూడ గ్రామస్థులు ఆలయ అధికారులను కోరారు. లక్ష్మీదేవి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల వలన గ్రామంలో రోడ్లు దెబ్బతింటున్నాయని, గ్రామంలో ఆలయం ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి మరియు గ్రామంలోని ఇతర ఆలయాల అభివృద్ధి జరిగిందేమీ లేదని గ్రామస్థులు అధికారులతో వాదించారు.గ్రామదేవత ఆదాయం ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఈమేరకు గురువారం రోజున ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులకు గ్రామపంచాయతీ తీర్మానంతో కూడిన వినతిపత్రాన్ని మండల పరిషత్ తాజా మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆలయ ఈవో రవికి అందజేసారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఆసంపెల్లి అనిల్, నాగుల అభిలాష్, గ్రామ వార్డు మెంబర్లు మేకల అక్షయ్ కుమార్, ఆరె శ్రీనివాస్, కొండుకూరి సురేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం ఏటీసీకు అడ్మిషన్ల అనుమతి

– దరఖాస్తులకు చివరి తేదీ 30

– ప్రిన్సిపల్ వై. రమేష్



**జన్నారం, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం ప్రభుత్వ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ – (ఏటీసీ)లో వివిధ కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ నుండి అనుమతి లభించిందని ప్రిన్సిపల్ వై.రమేష్ తెలిపారు.గురువారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30-06-2026లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏటీసీలో అందుబాటులో ఉన్న వివిధ ట్రేడ్లకు ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చెప్పారు.అడ్మిషన్లు, కోర్సుల వివరాలకు కళాశాల పని వేళల్లో ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

– మందమర్రి సింగరేణి హైస్కూల్‌లో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు..

– విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన పోలీసు అధికారులు..






**మందమర్రి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్ (కళ్యాణిఖని)లో గురువారం యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. 'ఈగల్ ఫోర్స్ తెలంగాణ' పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక వంటివారని పేర్కొన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు.విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.చదువు ప్రాధాన్యతను గుర్తించి తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సరైన కెరీర్ ప్రణాళికతో జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.డ్రగ్స్ సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా యాంటీ డ్రగ్ హెల్ప్‌లైన్ నంబర్–1908కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బందితో కలిసి అధికారులు"మాదకద్రవ్యాలకు నో చెప్పుదాం – జీవితానికి ఎస్ చెప్పుదాం" అంటూ డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల మానవ శరీరంపై కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సింగరేణి, కార్మెల్, లిటిల్ ఫ్లవర్, శ్రీచైతన్య, కృష్ణవేణి, మాంటెస్సోరి తదితర పాఠశాలలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

## మాదకద్రవ్యాలకు నో చెపుదాం-బంగారు భవిష్యత్తుకు ఎస్.చెపుదాం-ఎస్.ఐ ఉదయ్ కిరణ్

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ**







**జన్నారం, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు గురువారం జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని రామాలయం వద్ద నుండి ప్రధాన రహదారి వెంట బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వరకు సే నో డ్రెగ్స్ అంటూ నినాదాలు చేసుకుంటూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ నేటి యువత దేశానికి వెన్నుముక లాంటివారిని, అలాంటి యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వ్యసనాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారిని నేరస్తులుగా చూడకుండా బాధితులుగా చూడాలని, అలాంటి వారికి సరైన చికిత్స అందించి పునరావాసం కల్పిస్తే వారు మారుతారని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచిగా చదువుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని బాధ్యాయుతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా యాంటీ డ్రగ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1908 కి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మాదకద్రవ్యాలకు నో చెపుదాం-జీవితానికి ఎస్ చెప్పుదాం అంటూ చేతులు చాచి అక్కడికి వచ్చిన వారితో విద్యార్థులతో ఎస్సై ఉదయ్ కిరణ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్, పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, పోలీస్ సిబ్బంది మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రక్రియ ఎస్ ఐ ఆర్ ఓటర్లకు బాధ్యత

కొల్లాపూర్ జోను 25 ప్రజా జ్యోతి

ప్రతిష్టాత్మక ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ఎస్ ఐ ఆర్ ఫారంను వార్డులో ఓటర్లకు కౌన్సిలర్ ఎండీ.ఖాదర్ పాష అందజేశారు, కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గురువారం రోజు మండల



ఎమ్మార్వో మాదవి.అధికారులు,ఉపాధ్యాయులతో కలిసి ప్రతిష్టాత్మక ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ఫారంను ప్రజలకు అందచేసిన కౌన్సిలర్ ఎండీ ఖాదర్ షాష. కౌన్సిలర్ మాట్లాడుతూ. తెలంగాణలో ఈ రోజు నుంచి ప్రతిష్టాత్మక ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను ప్రారంభం అయిందని. ప్రక్రియను కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా ఉండేలా పక్కా వ్యూహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి సాకారం

### -అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జూన్ 25 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సాకారమౌతుం దని,అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందులు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురు వారం నాగర్ కర్నూల్ పట్టణంలోని 6





వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మున్సిపాలిటీ చైర్మన్ తీగల సునేంద్ర,పట్టణ అధ్యక్షుడు జక్కా రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,కౌన్సిలర్స్ శ్రీను,శంకర్, రాజేశ్వరి నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మి శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జూన్ 25 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చిన ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,కౌన్సిలర్స్ పడిగే శంకర్,నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

నాగర్ కర్నూల్ : జూన్ 25 (ప్రజా జ్యోతి)

తాడూరు మండలంలోని చెర్ల ఇటిక్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులలు నిర్మించిన గృహాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో కొత్తగా నిర్మించే ఇందిరా మహిళా శక్తి భవనానికి భూమిపూజ చేశారు. మహిళల సామాజిక,ఆర్థిక సాధికారతకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని,మహిళా సంఘాల కార్యకలాపా లకు కేంద్రంగా నిలుస్తుందని అన్నారు.మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత,పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,సర్పంచ్ కందాల రామకృష్ణ సర్పంచ్ మల్లయ్య,కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ సఫియా బేగం జాఫర్,ప్రజా ప్రతినిధులు,అధికారులు, మహిళా సంఘాల సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం.. యువతే మార్పుకు మార్గదర్శి!

మహబూబ్‌నగర్, జూన్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత భవిష్యత్తును కాపాడేందుకు సమాజం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ వొకేషనల్ బాలుర కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వ్యసనం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా నేరాలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్న ఆయన, ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.





## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలాలి

### - నషా ముక్త్ భారత్ అభియాన్‌లో జిల్లా ఎస్పీ జానకి పిలుపు

మహబూబ్‌నగర్, జూన్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రారంభించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్లతో కలిసి మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత గమనించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

వ్యసన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ సహకరించాలని






సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో మాదకద్ర వ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ జానకి మాదకద్రవ్యాల వ్యతిరేక పోస్టర్‌ను ఆవిష్కరించి, సిగ్నేచర్ క్యాంపెయినింగ్ బోర్డుపై సంతకం చేశారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని పేర్కొన్నారు. ఒక వ్యక్తి మాదకద్రవ్యా లకు బానిసైతే అతనితో పాటు కుటుంబం, సమాజం కూడా తీవ్ర ప్రభావానికి గురవుతుం దని అన్నారు.

యువత తమ లక్ష్యాలపై దృష్టి సారించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను నిశితంగా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా, డీఎల్ఎస్ఏ బృందం, జిల్లా అదనపు విద్యాశాఖ అధికారి, వర్నిక ఎన్‌జీఓ ప్రతినిధులు

, జిల్లా అధికారులు, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అజాజుద్దీన్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు బీఎల్‌ఏల సహకారం అవసరం:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): పోలింగ్ స్టేషన్ల వారీగా నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్‌ఏలు)ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్‌ఐఆర్) ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ లెవల్ అధికారులకు(బీఎల్‌ఓలు)పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌గా పనిచేస్తూ ఇంటింటి సర్వే విజయవంతానికి తోడ్పడాలని ఆయన కోరారు.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం చేపట్టిన ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఇంటింటి సర్వేను గురువారం గద్వాల పట్టణంలోని 26వ మీ,వార్డు గంట వీధిలో గల పోలింగ్ బూత్ నంబర్ 264 పరిధిలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బీఎల్‌ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి,అందులోని అన్ని వివరాలను ఓటర్లు సక్రమంగా పూరించి సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు.సేకరించిన వివరాలను ప్రతిరోజూ సంబంధిత యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే సందర్భంగా బీఎల్‌ఓలతో పాటు బీఎల్‌ఏలు కూడా తప్పనిస రిగా గుర్తింపు కార్డులు ధరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ,ఎన్నికల ఉప తహసీల్దార్



సూచించారు. అనంతరం ఆయన పలువురు ఓటర్లతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.కాలనీవాసులు ప్రస్తావించిన వివిధ సమస్యలను సంబంధిత అధికారుల ఉదయ్ కిరణ్,ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,సూపర్‌వైజర్ నాగేంద్రమ్మ,బీఎల్‌ఓ శ్రీలత,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తది తరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు సమాజమంతా కలిసికట్టుగా పోరాడాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): డ్రగ్స్,గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "వాల్ ఆఫ్ ప్రామిస్"సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. మొదటగా ఐడీఓసీ కార్యాలయం నుంచి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ రన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి,ప్రభుత్వ ఆసుపత్రి,అంబేద్కర్ చౌక్ మీదుగా కృష్ణవేణి చౌక్ వరకు కొనసాగింది.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన "వాల్ ఆఫ్ ప్రామిస్"బ్యానర్‌పై అధికారులు,విద్యార్థులు,యువత,ప్రజలు సంతకాలు చేసి డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్,గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై సమాజమంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఆరోగ్యకర మైన,మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించా లని కోరారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ,డ్రగ్స్ బారిన పడిన యువతకు సరైన చికిత్స,పునరావాసం ద్వారా తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైతే చికిత్సా కేంద్రాలకు తరలించి వైద్యం అందించేలా చూడాలని సూచించారు.డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరూ"యాంటీ డ్రగ్స్ సోల్జర్"గా ముందుకు రావాలని పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులు,విద్యార్థులు,యువత ఫొటోలు దిగుతూ డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతామని సంతకాలు చేసి తమ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగరావు (లోకల్ బాడీ),మధన్ మోహన్ (రెవెన్యూ),అదనపు ఎస్పీ కె.శంకర్,ఏఆర్




డీఎస్పీ టి. నరేందర్‌రావు,చైల్డ్‌లైన్ శాఖ అధికారులు,ఆర్ఐలు నరేశ్,వెంకటేష్,హరీఫ్,ఆర్ఎస్ఐ బాలచంద్రుడు,పోలీసు సిబ్బంది,విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ జూన్ 25(ప్రజా జ్యోతి):

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గద్వాల నియోజకవర్గంలోని పెద్దపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మహేందర్,యాదగిరి,బీఎల్ఓ ప్రశాంతితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,బూత్‌లలో నియమితులైన బీఎల్ఏలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.అర్హులైన కొత్త ఓటర్ల నమోదు,ఓటరు వివరాల్లోని తప్పుల సవరణ,నకిలీ ఓట్ల గుర్తింపు,తొలగింపు ప్రక్రియల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం అందరి బాధ్యత



అని అన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను గుర్తించడం,ఓటరు జాబితాలోని లోపాలను సరిచేయిం చడం, మరణించినవారి లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లను గుర్తించి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురా వడం అవసరమని తెలిపారు.ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు జాబితా స్వచ్ఛంగా, పారదర్శ కంగా,ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా కృషి చేయాలని శిరీష రాజశేఖర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ మహేందర్,జీపీఓ యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ ప్రశాంతి,ఉపస ర్పంచ్ లక్ష్మీనరసింహ,గ్రామస్థులు ఎస్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ గ్రామ రైతుల కొత్తపేట శివారులోని సాగు భూములకు జాయింట్ సర్వే నిర్వహించిన రెవెన్యూ శాఖ మరియు ఫారెస్ట్ శాఖ అధికారులు

కొల్లాపూర్ జూన్ 25 ప్రజా జ్యోతి

పెద్ద కొత్తపల్లి మండలంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు కొత్తపేట శివారులోని తుంగరేగుల ఏరియా సర్వేనెంబర్ 167... 177 లో దాదాపుగా 90 మంది రైతులకు కొంత భూమి సాగులో ఉంది.ఆ భూములు 1935 సంవత్సరం నుంచి సాగులో ఉన్నాయి అప్పటినుండి కూడా ఈ రైతులు ఆ భూములను సాగు చేస్తూ వస్తున్నారు, మధ్యలో కొంతమంది దళారులు 2016 సంవత్సరంలో ఆ యొక్క భూములను దళారులు అక్రమంగా దొంగతనంగా పట్టాలు చేసుకుని రైతుబంధు మరియు కౌలు డబ్బులు తీసుకుంటా లబ్ది చెందుతున్నారు అసలైన పట్టాదారు భూమి పొజిషన్ లో ఉన్న ఆ యొక్క రైతులకు అన్యాయం చేశారు. విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే రైతుల పక్షాన నిలబడి ఎవరైతే ఆ భూములను దొంగతనంగా అక్రమంగా పట్టాలు చేసుకున్నారో వాటిని వెంటనే ఆ యొక్క పట్టా భూములను ఆ యొక్క దొంగల పేర్ల మీద నుంచి క్యాన్సిల్ చేయించి మళ్లీ నిజమైన అర్హులైన రైతులకు ఆ యొక్క భూమిని సాగు చేస్తూ బ్రతుకుతున్న సాతాపూర్ గ్రామ రైతులకే చెందాలి అని చెప్పి, వారి పక్షాన నిలబడి వాళ్లకు ఆ భూములకు పట్టాలు వచ్చే విధంగా మంత్రిగారు వారికి అప్పటి నుంచి కూడా సహకరించారు, అలాగే సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు సహకారంతోనే ఇప్పటివరకు ఆ యొక్క భూములను సాగు చేస్తున్న రైతులు ఆ భూమిని అలాగే సాగు చేస్తూ వస్తున్నారు. కానీ రైతులకు మాత్రం శాశ్వత పట్టాలు ఇప్పటివ రకు ఏ ప్రభుత్వం కల్పించలేదు అని ఆ గ్రామ రైతులు జాయింట్ సర్వే కీ అర్జీ పెట్టారు.దాంతో నేడు ఆ గ్రామానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆర్ ఎఫ్ ఓ ఈశ్వర్.ఫరీనా బేగం వెంకటేష్ రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో శ్రీనివాస్ వీఆర్వో కర్టయ్య ఆర్ఐ. సర్వేయర్ బాబు మరియు అహ్మద్ వచ్చి గ్రామ రైతులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జాయింట్ సర్వే చేపట్టారు, ఈ సందర్భంగా ఆ యొక్క భూములను సాగు చేస్తున్న కొంతమంది రైతులు మాట్లాడుతూ, మేము భూమిని సాగు చేసుకుని బ్రతకడానికి మంత్రి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ దళారీల నుంచి మా భూములను కాపాడి మాలాంటి రైతులకు సహకరించారు. అనంతరం నేడు కూడా అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే మళ్ళీ వారి సహకా రంతోనే మేము నేటి వరకు కూడా ఆ యొక్క భూములను సాగు చేస్తూ వస్తున్నాము, కానీ మాకు శాశ్వత పరిష్కారం కోసం శాశ్వత హక్కుకై మాకు పట్టాలు ఏర్పాటు చేయడం కోసం స్థానిక ఎమ్మెల్యే మంత్రి ప్రభుత్వం స్పందిస్తుంది, అనంతరం ఇక్కడ ఉన్న అధికారులు మాత్రం వారి నిర్లక్ష్యంతో మమ్మల్ని పట్టించుకోకుండా మా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించకుండా అటూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇటు రెవెన్యూ అధికారుల మధ్య మేము చాలా ఇబ్బందుల్లో ఉన్నాం, ఈ రెండు డిపార్ట్మెంట్ అధికారులు కూడా వెంటనే స్పందించి మాకు శాశ్వత పరిష్కారం చూపించాలని రైతులు అధికారులను కోరడం జరుగుతుంది. అదేవిధంగా జాయింట్ సర్వే నిర్వహించిన రెవెన్యూ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు మాట్లాడుతూ. మేము ఈ గ్రామ రైతులకు మేలు చేయడం కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ హేమంత కేశవ పాటిల్ ఆదేశాల మేరకు వచ్చాం. మా రెండు డిపార్ట్మెంట్ల అదికారులం అన్ని విధాలా డిజిటల్ ఆధునిక ఎలక్ట్రానిక్ మిషన్ లసహాయంతో రాబోయే రెండు మూడు రోజుల్లో వచ్చి నిర్విరామంగా చాక చక్యంగా ఈయేక్క సర్వే పూర్తిగా నిర్వహించి మీకు తగిన న్యాయం చేస్తామని చెప్పి రైతులకు అధికారులు భరోసా హామీ ఇచ్చారు.అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వర రావు నాయకులు మాట్లాడుతూ. ఏది ఏమైనా ఇరు డిపార్ట్మెంట్ అధికారుల పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించి ఎలాంటి లోటూ పాట్లు లేకుండా ఎన్నో ఏండ్లు తాత ముత్తాతల నుంచి సాగు చేస్తున్న భూములు ఇవి కాబట్టి, ఎవరివి కూడా దొంగ భూములు కాదు. నీతి నిజాయితో కష్టపడి సాగు చేసుకుంటున్న భూములు ఇవి. గత ప్రభుత్వంలో సాగు భూములను కొంత మంది నాయకులు అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమ పట్టాలు చేసుకుని రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు, మళ్లీ ఎప్పుడు మేము మా నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఆయొక్క భూములను మళ్ళీ రైతులే సాగు చేసుకునేలా ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు సహాయం చేసి పంటలు వేసుకోవడానికి వీలుగా రైతులకు కరెంటు స్తంభాలు మరియు ట్రాన్స్ఫర్మర్లు కూడా ఏర్పాటు ప్రజాపాలన ప్రభుత్వ లో చేశాం, కాబట్టి మీరు ఇప్పటికైనా ఆ రైతులకు శాశ్వత పట్టాలు వచ్చేలా చేసి మా గ్రామ రైతులకు న్యాయం చేయాలంటూ అధికారులకు ప్రభుత్వానికి రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో. శివ రాజేశ్వరరావు. మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ. అరిపల్లి అర్జున్ యాదవ్. బోయ కురుమయ్య. దుబ్బ వెంకటస్వామి. పుట్టపాగ కురుమయ్య. మధు. పరమేష్. కుందేళ్ళ అర్జున్. పుట్టపాగరాముడు. సౌట విష్ణు.సాయిలు.వెంకటస్వామి. మహేషు కృష్ణ. టీ మల్లేష్. రవి. ఈశ్వర్. దానయ్య. బొందయ్య. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి : ఈదునూరి మహేష్



**నెక్కొండ, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐ.అండ్.పి.ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని దళిత, గిరిజన జర్నలిస్టులు, సామాజికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్ల జారీ విషయంలో దళిత, గిరిజన జర్నలిస్టులపై సామాజిక వివక్ష చూపిస్తూ కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం చేస్తున్నారని, అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దళిత, గిరిజన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, అక్రిడిటేషన్ కమిటీలలో వీరికి తగిన స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న వారి పిల్లలకు నూరు శాతం ఫీజు రాయితీ ప్రకటించాలని కోరారు. ఈ నేపథ్యంలోనే తమ హక్కుల సాధనకై చేపట్టే ఈ ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు పూర్తి మద్దతు ప్రకటించి, పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఈదునూరి మహేష్ కోరారు.

## అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా

- నేరాల నివారణే ప్రధాన లక్ష్యం
- మహాదేవపూర్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ లక్ష్యంగా ఈరోజు తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలను సేకరించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా 30 లీటర్ల గుడుంబాను సీజ్ చేసారు.మొత్తం 65 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 6 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. డిక్యుమెంట్ లేని వాటికీ జరిమానా విధించారు. అలాగే గ్రామంలో గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతో గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి,రెండోవ ఎస్సై రమేష్, కాళేశ్వరం ఎస్సై భగవత్, పలిమెల ఎస్సై సాయి శశాంక్, మరియు పోలీసు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- 1.50 కోట్ల నిధులతో భవన నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క





**మంగపేట, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** మంగపేట మండల కేంద్రంలోని శిధిలావస్తుకు చేరిన ఎంపిడిఓ కార్యాలయ భవనంను తొలిగించి అదే స్థలంలో 1.50 కోట్ల నిధులతో మంజూరైన నూతన ఎంపిడిఓ భవన నిర్మాణాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రాంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాల శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రక్కనే శిధిలావస్థలో తహశీల్దార్ కార్యాలయాన్ని కూడా రెవెన్యూ శాఖ మంత్రి ద్వారా సాంక్షన్ చేయించి ఇంటిగ్రేటెడ్ తహశీల్దార్ ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణం కోసం తప్పకుండా కృషి చేస్తాం అని అన్నారు. మంగపేట దొంగల ఒర్రే నుండి పుష్కరఘాట్ వరకు నిర్మిస్తున్న కరకట్ట పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఆలస్యం అవుతుందని త్వరలోనే కరకట్ట నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు.వచ్చే 2027 లో జరగబోయే గోదావరి పుష్కరాలకు జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహస్వామి దేవస్తానానికి 3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతాయని, భూర్గంపాడ్ నుండి ఏటూరునాగారం వరకు గల రోడ్డు హాంగ్ ప్రధకంలో అనుమతులు వచ్చినందున రోడ్డు పనులు పుష్కరాలకు ముందే అయ్యే విధంగా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, ములుగు అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ(రెవెన్యూ), యం. సంపత్ రావు అదనపు కలెక్టర్ (స్థా.సం) సిఈఓ, జెడ్పీపీ ములుగు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడిఓ భద్రు నాయక్, ఎస్.ఐ టి.వి.ఆర్ సూరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

**అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపు**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 25, (ప్రజా జ్యోతి) :** మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి పెను సవాలుగా మారుతోందని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం హనుమకొండలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అదాలత్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫ్లాష్‌మాబ్‌లు, అవగాహన నాటికల ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరకట్ట భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- రామన్నగూడెం వద్ద గోదావరి కరకట్ట రక్షణ పనులను పరిశీలన - పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలి
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న జియో ట్యూబ్స్ పనులు భవిష్యత్తులో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి
- గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ఏటూరునాగారం, జూన్ 25 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి నది కరకట్ట భద్రత కోసం నూతన సాంకేతికతతో చేపడుతున్న జియో ట్యూబ్స్ ఏర్పాటు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కూడా ఆమె వెంట ఉన్నారు.

గోదావరి నది ప్రవాహ పరిస్థితులు, కరకట్ట భద్రత, వరదల సమయంలో కరకట్టకు ముప్పు వాటిల్లకుండా చేపడుతున్న రక్షణ చర్యలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులతో కలిసి మ్యాప్ ఆధారంగా నది ప్రవాహ తీరు, కరకట్ట ప్రస్తుత పరిస్థితి, జియో ట్యూబ్స్ ఏర్పాటు విధానం, చేపడుతున్న రక్షణ చర్యలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కరకట్ట భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరదల సమయంలో కరకట్ట దెబ్బతినకుండా ఉండేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న జియో ట్యూబ్స్ పనులు భవిష్యత్తులో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పేర్కొన్నారు. రామన్నగూడెం ప్రాంతంలో జరుగుతున్న ఈ పనులు త్వరితగతిన పూర్తయి ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ వత్సల్ టోప్పో, రేగ కళ్యాణి, ఆర్టీసీ డైరెక్టర్ వసంత శీను. ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు. పి ఏ సిఎస్ వైస్ చైర్మన్ చేనూరి బాలరాజులు. సర్పంచ్ లు దేవులపల్లి విజయ్ కుమార్. గద్దల నవీన్. కావేరి అర్జున్. ఏటూరు నాగారం ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్. ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య. సర్వ అక్షిత్. సాయి. పొలబోయిన గోపాల్. గంపల శివకుమార్. పడిదల హనుమంత్. రతన్. రమేష్. పర్వతాల లాలయ్య. కోపుల శ్రీనివాస్. సరి కొప్పుల శ్రీను. గికురు భాగ్య. రాధిక. మంజుల. కర్ల తరుణ్. రంజిత్. చెన్నం ఎల్లయ్య.. వేణు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలలో ప్రత్యేక పరిశుభ్రత, పాటించాలి

- భోజన నాణ్యత, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు
- గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించిన మంత్రి సీతక్క







**ఏటూరునాగారం, జూన్ 25 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని మరుగుదొడ్లు, వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ వసతి గృహాలలో పరిశుభ్రత, భోజన నాణ్యత, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం మంత్రి సీతక్క విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, వసతి గృహాల నిర్వహణలో నాణ్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పిరంగి, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లెనిన్ వత్సల్ టోప్పో, రేగ కళ్యాణి, ఆర్టీసీ డైరెక్టర్ వసంత శీను. ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు. పి ఏ సిఎస్ వైస్ చైర్మన్ చేనూరి బాలరాజులు. సర్పంచ్ లు దేవులపల్లి విజయ్ కుమార్. గద్దల నవీన్. కావేరి అర్జున్. ఏటూరు నాగారం ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్. ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య. సర్వ అక్షిత్. సాయి. పొలబోయిన గోపాల్. గంపల శివకుమార్. పడిదల హనుమంత్. రతన్. రమేష్. పర్వతాల లాలయ్య. కోపుల శ్రీనివాస్. సరి కొప్పుల శ్రీను. గికురు భాగ్య. రాధిక. మంజుల. కర్ల తరుణ్. రంజిత్. చెన్నం ఎల్లయ్య.. వేణు. ముతేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే సుపరిపాలన... సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజాదర్బార్







- మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు వడ్డీలేని రుణాలతో ప్రభుత్వ అండ
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు
- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**మంగపేట జూన్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే తెలుసుకొని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల పరిధిలోని అకినేపల్లి మల్లారం, బ్రాహ్మణపల్లి, రాజుపేట, కత్తిగూడెం, నిమ్మగూడెం, దోమెడ, రామచంద్రునిపేట, వాడేగూడెం, రమణక్కపేట, చుంచుపల్లి, వాగుడుగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ సమస్యల వినతీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇప్పటి వరకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల రూపంలో రూ.61 వేల కోట్లకు పైగా సహాయం అందించామని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు మాత్రమే అందిన వడ్డీలేని రుణ పరిమితిని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని, పాడి కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు సంఘాలుగా ఏర్పడి కలిసి పనిచేస్తే కుటుంబాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజలు జిల్లా కేంద్రాలకు తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల వద్దకే పరిపాలనను తీసుకువెళ్లడం ప్రత్యేక ప్రజా దర్బార్ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రజలు అందించే ప్రతి దరఖాస్తును పరిశీలించి, వాటి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి నిర్ణీత వ్యవధిలో పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత క్రమంలో ఇండ్లను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రజలకు సులభంగా దరఖాస్తులు అందించే విధంగా ప్రత్యేక ఫార్మాట్ రూపొందించామని తెలిపారు.గ్రామాల వారీగా అందుతున్న దరఖాస్తుల ద్వారా స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, పరిష్కార చర్యలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు.ప్రతి దరఖాస్తును నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార స్థితిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే కారణాలను కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అనంతరం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ భవనాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరునాగారం ఏఎస్పి మనన్ భట్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, రెవెన్యూ డివిజినల్ అధికారి కృష్ణవేణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం



**మంగపేట, జూన్ 25 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఎండిన భారీ వృక్షంతో ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రహదారికి ఆనుకుని ఎండిన భారీ వృక్షం గాలి దుమారాలకు ఏ క్షణంలోనైనా పడుతుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలో చిన్నపాటి ఇళ్లు, రేకుల షెడ్లు, కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఈ ప్రాంతం వాహనాలు, ప్రజల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈదురుగాలులకు ఇప్పటికే వాటి కొమ్మలు విరిగి కింద పడుతున్నాయి. సుమారు 50 నుంచి 60 అడుగుల ఎత్తులో ఆ చెట్టు ఉండడంతో ఎండిన చెట్టు నేలకొరిగితే భారీ మూల్యం చెల్లించక తప్పదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోని ఎండిన భారీ వృక్షాన్ని తొలగించాలని పలువురు వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు జనగామ చౌరస్తాలో గురువారం డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి శశి, జనగామ డీసీపీ రాజమహేందర్ నాయక్, సీఐ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, వార్డు కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో చట్టపరంగా విధించే శిక్షలు, అలాగే వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఎక్కడైనా మాదకద్రవ్యా లకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే 1908 టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు, ప్రజలకు సూచించారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల నాయకులు





**రాయపర్తి జూన్ 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్దురి బాపు రెడ్డి కుమారుడు కమలాకర్ - రేష్మల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, అశ్రఫ్ పాషా, స్థానిక నాయకులు గుంటిపల్లి కిషన్, పిట్టల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- హసన్‌పర్తి సీఐ ఎ.మహేందర్




**హసన్‌పర్తి, జూన్ 25(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, యువత, ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై దేవేందర్‌తో పాటు పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు వ్యతిరేక సందేశాలతో కూడిన ప్లకార్డ్స్ ను ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, హసన్‌పర్తి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 28న జరిగే "చలో కొడంగల్" జయప్రదం చేయండి

మోత్కూరు, జోన్ 25 (ప్రజా జ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈనెల 28న చేపట్టిన చలో కోడగంల్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందన యాత్ర తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతుందని, తెలంగాణ అన్ని జిల్లాలలోని ఉద్యమకారులు వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామరాజు వీరాచారి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



మేనిఫేస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నేరవేర్చడానికి జీవో పాస్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, రాజకీయ విశ్లేషకులు, ప్రజా నాయకులు, తెలంగాణ పాటల, నృత్య కళాకారులు, తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి

మోత్కూరు, జూన్ 25 (ప్రజా జ్యోతి):

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన రైతు ఎలుగు కోటిలింగానికి చెందిన రూ .90 వేల విలువైన



ఆవు పాలడుగు శివారులోని పుల్సాని నర్సిరెడ్డి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు కిందికి ఉండటంతో తాకి గురువారం వేకువ జామున నాలుగు గంటలకు మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎత్తు లేకపోవడంతో ఆవు తాకి అక్కడికక్కడే మృతి చెందిందని రైతు కోటిలింగం తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన తన ఆవుకు నష్ట పరిహారం అందించాలని ఆయన విద్యుత్ అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని మోత్కూరు విద్యుత్ శాఖ ఏఈకి, స్థానిక పశువుల డాక్టర్ కు విన్నవించినట్లు రైతు పేర్కొన్నారు.

## మర్రిగూడ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల నియామకం

### బోధనా రంగంలో రాణించాలనుకునే వారికి సువర్ణావకాశం
### గణితం,రాజనీతి శాస్త్ర పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ, జూన్ 25(ప్రజాజ్యోతి ):



మర్రిగూడ మండల కేంద్రంలోని పి.ఎం. శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో గంటల వారీ ప్రాతిపదికన విధులు నిర్వహించడానికి ఖాళీగా ఉన్న గణిత శాస్త్రం,రాజ నీతి శాస్త్రం సబ్జెక్టు లకు అర్హులైన ఉపాధ్యాయ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.

సంబంధిత సబ్జెక్టులలో పీజీ, బీఈడీ పూర్తి చేసి, అవసరమైన విద్యార్హతలతో పాటు బోధనా అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు.అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29-06-2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు మర్రిగూడలోని పి.ఎం. శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ వేదికగా నిర్వహించే డెమో తరగతి,ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమానికి నేరుగా హాజరుకావాల్సి ఉంటుందని,ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు తమ వెంట విద్యార్హతలకు సంబంధించిన అసలు ధ్రువపత్రాలు, బోధనా అనుభవ పత్రాలు, ఇతర అన్ని సంబంధిత జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్లు

### – కళాశాల ప్రిన్సిపల్ డా. కే. శ్రీలత

భూదాన్ పోచంపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాల (భువన




గిరి–దేశ్‌ముఖి)లో 2026–27 విద్యా సంవత్సరానికి మూడో విడత (థర్డ్ ఫేజ్) అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 27, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కే. శ్రీలత తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు ఈ మూడు తేదీల్లో ఏదో ఒక రోజు నేరుగా కళాశాలకు హాజరై ఎంపిక ప్రక్రియలో పాల్గొనవచ్చని వెల్లడించారు. అభ్యర్థులు ఉదయం 6 గంటలలోపు కళాశాలకు చేరుకోవాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా శారీరక సామర్థ్య పరీక్ష (ఫిజికల్ టెస్ట్), వైద్య పరీక్ష (మెడికల్ టెస్ట్), వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులై ఉండటంతో పాటు కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలని, కంటి చూపు లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు లేకపోవాలని అర్హతలుగా పేర్కొన్నారు. శారీరక పరీక్షల దృష్ట్యా ట్రాక్ ప్యాంట్, టీ–షర్ట్, షూస్ ధరించి రావాలని, అలాగే అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ప్రిన్సిపల్ డా. కే. శ్రీలత సూచించారు.

## అగ్గిపుల్ల కళ్ళ చూడని రోజుల్లో... అగ్గి పీడుగైన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న

### చరిత్రలో పాపన్న పేరు ఒక అధ్యాయం కాదు... బహుజన ఆత్మగౌరవ పోరాటానికి చిరస్మరణీయ చిహ్నం

### పాపన్న ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలని నాయకుల పిలుపు: గౌట్టిపర్తి గ్రామంలో ఘనంగా విగ్రహావిష్కరణ

తుంగతుర్తి, జూన్ 25,(ప్రజా జ్యోతి): చరిత్రలో పాపన్న పేరు ఒక అధ్యాయం కాదు... బహుజన ఆత్మగౌరవ పోరాటానికి



చిరస్మరణీయ చిహ్నం అని బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కోతి కిషోర్, జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు రామారావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం విగ్రహ నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు విగ్రహ దాత తాళ్లపల్లి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ చరిత్రలో అణగారిన



వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అగ్గిపుల్ల కళ్ళ చూడని రోజుల్లో దీవిటీలు పట్టుకొని బహుజను లను ఏకం చేసిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.పాపన్న జీవిత గాథ నేటి యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న కు జై కారాలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలకల మంజుల వెంకన్న,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు కోతి యాకన్న, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గోడ సంఘం నాయకులు అంజిబాబు, పాపన్న అధ్యయన సంఘం అధ్యక్షుడు సత్యం, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మాజీ జెడ్పిటిసి పాలకుర్తి రాజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కోతి ఆలియా, కార్యక్రమం బహుజన ఉద్యమ నాయకులు మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్, పాలకుర్తి శ్రీకాంత్,కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య, ప్రధాన కార్యదర్శి చిర్ర నరేష్, విగ్రహ కమిటీ సభ్యులు బొమ్మగాని వెంకన్న, ముత్యం యాకయ్య, ముత్యం అనిల్, మల్లయ్య, వెంకన్న, నగేష్,, మహేష్,గౌడ సంఘం నాయకులు, వివిధ యువజన సంఘాల నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేశానే గానీ, పెదవి విరమణ చేయలేదు

కోదాడ టౌన్, జూన్ 25 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని దుర్గాపురం వై జంక్షన్ వద్ద కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని భారత మాజీ ఉపరాష్ట్ర





పతి ఎం. వెంకయ్య నాయుడు గురువారం ఘనంగా ప్రారంభించారు. కోదాడకు చేరుకున్న ఆయనకు సమితి నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, తాను పదవి విరమణ చేశానే గానీ పెదవి విరమణ చేయలేదని వ్యాఖ్యానించి సభికులను ఆకట్టుకున్నారు. తాను సంపాదించిన జ్ఞానాన్ని యువతరానికి అందించేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని తెలిపారు. మంచి పనులు చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. "సర్వేజనాః సుఖినో భవంతు" అనే భావనతో సమాజం వసుధైక కుటుంబంగా ఉండాలని ఆకాంక్షించారు.సంపదకు మనం ధర్మకర్తలమని, ప్రతిఫలాపేక్ష లేకుండా చేసే పనినే ధర్మమని పేర్కొన్నారు. ఇష్టపడి, కష్టపడి పని చేస్తే ఎవరూ నష్టపోరని యతి ప్రాసలతో ప్రసంగాన్ని రంజింపజేశారు. ఆవు, చెట్టు పరులకు ఉపకారం కోసం జీవిస్తాయని, మనుషులు కూడా సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రకృతిని ప్రేమించి కాపాడాలని, ప్రస్తుతం ప్రకృతి పరితపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. "నేచర్ అండ్ కల్చర్ ఫర్ ఎ బ్రైట్ ఫ్యూచర్" అనే సందేశాన్ని అందించారు. కులం ఉండవచ్చుని, కానీ కులపిచ్చి ఉండకూడదని స్పష్టం చేశారు. సేవా భావంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను న్యాయవాదిగా మారాలనుకున్నప్పటికీ, అత్యవసర పరిస్థితుల ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన బాల్య జీవితంలోని పలు సంఘటనలను సభికులతో పంచుకున్నారు.రాజకీయాల్లో ఉన్నవారు తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయాలని వెంకయ్య నాయుడు చేసిన సూచనలను ప్రస్తావిస్తూ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ కోవకు చెందిన నాయకుడని వెంకయ్య నాయుడు ప్రశంసించారు. కళ్యాణ మండప నిర్మాణానికి భూరి విరాళాలు అందించిన దాతలను అభినందించిన ఆయన, సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాకతీయ కమ్మ సేవా సమితి బాధ్యులు, దాతలు, ప్రముఖులు, సభ్యులు, వివిధ రంగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.అనంతరం సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిభ కలిగి న విద్యార్థులకు మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, సంఘం కోదాడ అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, ఉపాధ్యక్షులు మార్తి మాధవరావు, సంయుక్త కార్యదర్శి కనగాల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్సీ తొండాపూ దశరథ జనార్దన్ రావు, మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కమ్మ సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట రుణాలు ఇవ్వాలని వినతి

నాంపల్లి, జూన్,25(ప్రజా జ్యోతి): ప్రతి రైతుకు రైతు భరోసా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని, రైతులకు వంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నాంపల్లి డిప్యూటీ తహశీల్దార్ వెంకన్నకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ యూరియా యాపుతో ఇబ్బందులు పడుతున్నారు. యూరియా ఆఫ్ ను వెంటనే రద్దు చేయాలని, నకిలీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు రైతులకు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి. పెంచిన కాంప్లెక్స్ ఎరువుల



ధరలు తగ్గించాలి. పట్టా పుస్తకము ఉన్న ప్రతి రైతుకు నాబార్డ్ సేల్స్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా పంట రుణాలు ఇవ్వాలి.రుణమాఫీ పెండింగ్లో ఉన్న రైతులకు రుణమాఫీ చేసి తిరిగి రుణాలు చెల్లించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం నాయకులు పెరుమాండ్ల రాజేశ్వర్, కప్పెర లక్ష్మయ్య, ఎల్లమ్మ సైదులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి చేయూత

### కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సావిత్రి యాదగిరి పిలుపు

నాగారం జూన్ 25 ప్రజా జ్యోతి:

నాగారం మండలం పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కామినేని హాస్పిటల్, నార్కట్‌పల్లి వారి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు వ్యాపించే అవకాశం



ఉన్నందున ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన కామినేని హాస్పిటల్, నార్కట్‌పల్లి యాజమాన్యానికి గ్రామ ప్రజల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, సత్తిరెడ్డి, సోమిరెడ్డి, లింగమల్లు, రామనర్సయ్య , సోమయ్య,తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు.

## ఎన్యూమరేష్ ఫామ్స్ పంపిణీ పరిశీలన

ఆలేరు జూన్ 25 ప్రజా జ్యోతి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎన్నికల నమోదు అధికారి 97 ఆలేరు నియోజకవర్గం కె వెంక రెడ్డి సర్ ప్రక్రియలు భాగంగా ఏనుమారేష్ ఫామ్స్ పంపిణీ విధానాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం సంఖ్య 171 ను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, బూతు స్థాయి అధికారి అరుణ, గ్రామస్థాయి అధికారులు నరసింహారెడ్డి, హామదు, తదితరులు పాల్గొన్నారు



## ప్రజల భూములు,ఆస్తుల రక్షణ కోసమే ' నక్షా '

### ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి

### కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి

### క్షేత్రస్థాయిలో పరిశీలన

మిర్యాలగూడ, జూన్ 25,( ప్రజాజ్యోతి ):

పట్టణ ప్రజల భూముల, ఆస్తుల రక్షణ కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా నక్షా కార్యక్రమం ఏర్పాటు చేసిందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి అన్నారు.

పట్టణ ప్రణాళికా విభాగం మరియు వార్డు అధికారుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న 'నక్షా ప్రాజెక్ట్' క్షేత్రస్థాయి పరిశీలనను గురువారం ఆమె స్వయంగా పర్యవేక్షిం చారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వార్డు అధికారులు ఆర్ ఓ ఆర్ నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును కమిషనర్ నిశితంగా పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.నక్షా ప్రాజెక్ట్ అనేది ప్రజల భూములు, ఆస్తుల రక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన కార్యక్రమం. క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకుతావు లేకుండా పారదర్శకంగా ఈ రికార్డుల నమోదు పూర్తి కావాలన్నారు.

**ప్రజల్లో అవగాహన – అధికారుల నడవడిక:-**

నక్షా కార్యక్రమంపై ప్రజల్లో ఉన్నఅపోహలను తొలగించడమే మొదటి ప్రాధాన్యత కావాలని కమిషనర్ పేర్కొన్నారు. వార్డు అధికారులు ప్రజల వద్దకు వెళ్లేటప్పుడు నమ్రతతో, ఓపికతో వ్యవహరించాలని ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వారికి విడమర్చి చెప్పాలని సూచించారు.

**కౌన్సిలర్లు, మీడియా పాత్ర అత్యంత కీలకం:-**

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం వంద శాతం విజయవంతంకావాలంటే స్థానిక వార్డు కౌన్సిలర్ల సహకారం ఎంతో అవసరమని కమిషనర్ తెలిపారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లోని ప్రజలకు దీనిపై అవగాహన



కల్పించాలని కోరారు. అలాగే, నక్షా ప్రాజెక్ట్ విశిష్టతను ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు .

**క్షేత్రస్థాయి ఇబ్బందుల పరిశీలన – పరిష్కారం:-**

నక్షా రికార్డుల నమోదు సమయంలో వార్డు అధికారులుఎదుర్కొంటున్న సాంకేతిక, ఆచరణాత్మక ఇబ్బందులను కమిషనర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజూ ఇళ్ల వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోల ద్వారా నక్షా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ఆడియో రూపంలో వినిపిస్తూ ప్రజలనుచైతన్యపరుస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.వార్డు అధికారులు, కౌన్సిలర్లు స్థానికంగా ప్రజలతో నేరుగా మాట్లాడి అవగాహన కల్పించడం వల్ల పరస్పర నమ్మకం పెరుగుతుందని, దీనివల్ల రికార్డుల నమోదు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ట్రాఫిక్ పోలీసుల స్పష్టత



నిజామాబాద్, ప్రజాజ్యోతి : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నమోదయ్యే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాలను జప్తు చేయడం, నిలిపివేయడంపై నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసు శాఖ స్పష్టత ఇచ్చింది. నందిపేటకు చెందిన న్యాయవాది మచర్ల విజయ్ సామ్రాట్ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. మద్యం సేవించి వాహనం నడిపినంత మాత్రాన వాహనాన్ని జప్తు చేయడం లేదా నిరవధికంగా నిలిపి ఉంచడం లేదని అధికారులు తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను పాటిస్తూ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నప్పుడు, మద్యం సేవించని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తికి వాహనాన్ని అప్పగిస్తామని వివరించారు. వాహనదారుడు ఒంటరిగా ఉంటే, అతడి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు సమాచారం ఇచ్చి వాహనాన్ని వారికి అప్పగిస్తామని తెలిపారు. ఎవరూ అందుబాటులోకి రాని పరిస్థితుల్లో వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఉంచుతామని, అనంతరం యజమాని ఆర్‌సీ, గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ చూపితే వాహనాన్ని విడుదల చేస్తామని వెల్లడించారు. తెలంగాణ హైకోర్టు డబ్ల్యూపీ నెం.1647/2021, డబ్ల్యూపీ నెం.38805/2025 తీర్పులతో పాటు తెలంగాణ మోటార్ వెహికల్ రూల్స్--1989లోని రూల్ 448-ఏ ప్రకారమే ఈ విధానం అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం తెలిపింది. దీంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ప్రజలకు స్పష్టత లభించినట్లయింది.

## నందిపేటలో ఎస్ఐఆర్ సర్వే ప్రారంభం



(నందిపేట్ ప్రజాజ్యోతి ) నందిపేట మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇన్యూమరేషన్ ఫారాన్ని నందిపేట గ్రామ సర్పంచ్ ఎర్రం లింగంకు మండల తహసీల్దార్ సంతోష్‌రెడ్డి గురువారం అందజేశారు. ఓటరు జాబితా శుద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం చేపడుతున్న ఈ సర్వేలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంతోష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మండలంలోని బీఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నందిపేటలో పల్స్ పోలియోపై అవగాహన సదస్సు



ప్రజా జ్యోతి నందిపేట్ జూన్ 28, 29, 30 తేదీల్లో జరుగ నున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నందిపేట మండలంలో విజయవంతం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారి డా. ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి,వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు తెలిపారు. హెల్త్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు, వలంటీర్లకు ప్రత్యేక ఓరియంటేషన్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## నందిపేటలో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ



ప్రజా జ్యోతి నందిపేట్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నందిపేట మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో కలిసి అధికారులు మానవహారం నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ ఐ వినయ్ పిలుపునిచ్చారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు ఆత్మీయ సన్మానం

ప్రజా జ్యోతి బోధన్ జూన్ 25..బోధన్ పట్టణంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీల శంకర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పోరేషన్ సభ్యులు గడుగు గంగాధర్ గురువారం తన నివాసంలో ఆత్మీయ సన్మానం చేశారు.ఏఎంసీ చైర్మెన్ గా రైతులకు ఉత్తమ సేవలు అందించి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, డిస్కో సాయిలు తదితరులు ఉన్నారు.



## యూరియా యాప్‌కు సంబంధం లేకుండా పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు యూరియా ఇవ్వాలి: సిపిఐ డిమాండ్



కోటగిరి, జూన్ 25, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గతంలో ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములకు యూరియా అవసరమై రైతులు యూరియా కోసం బుక్ చేస్తే వారికి యాప్ లో భూమి చూపించడం లేదని,ఇంకా కొంత మంది రైతులకు నెట్ వర్క్ పనిచేయకపోవడంతో యూరియా బుక్ అవడం లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఈ తరుణంలో యూరియా లేకపోతే ఇతర మందులను కలిపి పొలంలో చల్లడం ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా యాప్ ను తొలగించి పట్టా ఉన్నటువంటి ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలను నిలిపివేసే కుట్రలో భాగంగానే నేటి నుండి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎస్ఐఆర్ లో ప్రతి ఓటరు తమ కుటుంబ వివరాలతో బిఎల్ఓ లకు సహకరించి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసుకోవాలని లేనిచో సంక్షేమ పథకాలు నిలిపివేసే అవకాశముందని ప్రజలకు, ఓటర్లకు తెలిపారు.సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్, నాయకులు, పి.సాయిలు, హనుమాన్లు, శివ,లతీఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్సిపి జిల్లా ప్రెసిడెంట్ మాలవత్ విట్టల్ నాయక్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 25 ంనిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్సిపి జిల్లా అధ్యక్షుడు మాలవత్ విట్టల్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యాలతో ఉండి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వసంత్ రావు రాథోడ్ తో పాటు తాండ్రా అంజయ్య, మెట్టు శాంసన్, నీరెడీ దేవరాజ్, ఎడ్ల ఆనంద్, రాజేశ్వర్, ఎడెల్లి సోమనాథ్, మొహమ్మద్ ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు మన భవిష్యత్తుకు శత్రువులు: ఎస్సై రామకృష్ణ



సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 25 సిరికొండ మండలంలో యాంటీ డ్రగ్ వీక్ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో ఈరోజు తూశీపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక మరియు



ఆర్థిక నష్టాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. యువత మరియు విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది కలిసి గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామ మధ్యలో విద్యార్థులందరూ కలిసి మానవహారం ఏర్పాటు చేసి, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి", "మాదకద్రవ్యాలు మన భవిష్యత్తుకు శత్రువులు" వంటి నినాదాలతో డ్రగ్స్ నిర్మూలనకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొతంగల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం



పోతంగల్, ప్రజా జ్యోతి, జూన్ 25 పొతంగల్ మండలాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 14 గ్రామాల పరిధిలో గల 29 పోలింగ్ కేంద్రాలలో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రారంభించినట్లు ఎమ్మార్వో సందీప్ కుమార్ తెలిపారు. బి ఎల్ వో లు, సూపర్వైజర్లు, బూతు లెవల్ ఏజెంట్ల సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్, ఫారాల పంపిణీ జరుగుతోందని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తన వెంట మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కోటగిరి పోలీస్‌స్టేషన్‌ను పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్







కోటగిరి, జూన్ 25, ప్రజా జ్యోతి. కోటగిరి పోలీస్ స్టేషన్ పర్యవేక్షించిన నిజాంబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ గురువారం స్టేషన్ల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి. ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి. గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., కోటగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది.కోటగిరి పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24x7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్ , రుద్రూర్ సీఐ శ్రీ కృష్ణ , కోటగిరి ఎస్సై జి. శ్రీనివాస్ యాదవ్, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శ్రీ శివపంచాయతన అభయాంజనేయ స్వామి పదో వార్షికోత్సవం

### లక్ష తమలపాకుల పూజ హోమం బోధన్ చెక్కి క్యాంపులో



ంప్రజాజ్యోతి బోధన్ జూన్ 25.. బోధన్ పట్టణంలోని చెక్కి క్యాంప్ లో శివ పంచాయతన అభయాంజనేయ స్వామి పదవ వార్షికోత్సవం లక్ష తమలపాకుల పూజ ప్రత్యేక హోమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అందరు పాల్గొని హోమం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అలాగే కి ఆంజనేయ





స్వామికి తమలపాకులతో పండ్లతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది ఈ హోమం పూజ కార్యక్రమానికి గ్రామస్తులందరూ ముందుకు వచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు లక్ష తమల పాకులా పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పదవ వార్షికోత్సవం చాలా ఘనంగా నిర్వహించుకున్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు

ప్రజా జ్యోతి.బోధన్ జూన్ 25.. బోధన్ మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని 13వ బూత్ లో ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫారం లను అందజేసి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ హనుమాండ్లు, వార్డు మెంబెర్స్ తదితరులు ఉన్నారు.



## ఎస్ఐఆర్ సర్వేకు పూర్తి సహకారం అందించాలి

### - ఎన్యుమరేషన్ ఫారాల్లో సరైన వివరాలు నమోదు చేయాలి: తహసీల్దార్ తారాబాయి



రుద్రూర్, జూన్ 25: ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ తారాబాయి తెలిపారు.గురువారం మండలంలోని రుద్రూర్, అంబం(ఆర్), రాయకూర్ క్యాంప్, అక్బర్‌నగర్, సులేమాన్‌నగర్ తదితర గ్రామాల్లో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ ఎన్యుమరేషన్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తారాబాయి మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కుటుంబం పూర్తి సహకారం అందించాలని కోరారు.దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను నింపే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని,ఓటర్లు తమ పేరు,వయస్సు, చిరునామా,కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని సరైన విధంగా అందించాలని సూచించారు.తప్పు వివరాలు నమోదు చేస్తే భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచి బీఎల్ఓలకు అందించాలని కోరారు. మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం,కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించడం,చిరునామా మార్పులు మరియు ఇతర వివరాల్లో సవరణలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ సర్వేను విజయవంతం చేసేందుకు గ్రామస్థులు సహకరించాలని, బీఎల్ఓలు సేకరించే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన సమాచారం అందించాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాబాయి, సర్పంచులు ఇందూరు సునీతచంద్రశేఖర్, కుర్లెపు గంగాధర్, ఇతర ప్రజాప్రతినిధులు, బీఎల్ఓలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో
# అక్రమాలకు అడ్డుకట్ట

- నేటి నుంచి ఇంటింటి సర్వేతో సమగ్ర ధృవీకరణ
- తహసిల్దార్ విజయలక్ష్మి




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 25:** ఓటర్ల జాబితాను పూర్తిగా తప్పులులేకుండా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నుండి ప్రారంభించడం జరిగిందని, తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక సర్వేలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎస్ ఐ ఆర్ ఫారాలను అందజేస్తారు. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించి, ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బిఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న డబుల్ ఓట్లు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర తప్పులను గుర్తించి తొలగించడంతో పాటు అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రజలు బాధ్యతాయుతంగా సహకరించాలని తహసీల్దార్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరే నర్సింగ్ యాదవ్ డిఎల్ఓలు పాల్గొన్నారు

## ఎస్ఐ ఆర్ సర్వే విజయవంతం కావడానికి
# ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి

- మెదక్ ఆర్డీఓ రమాదేవి



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 25 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్ ఓలు) ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల గణన (ఎన్యూమరేషన్) ఫారమ్‌లను పంపిణీ చేస్తున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. బుధవారం మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో ఆర్డీవో రమాదేవి ఎన్యూ మరేషన్ ఫారమ్‌లను పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబూత్ స్థాయి అధికారులు (బి ఏల్ ఓ లు) జూన్ 25 నుంచి జూలై 24 మధ్య ఇంటింటికీ తిరుగుతూ ఈ ఫారమ్‌లను పంపిణీ, పూరించడం మరియు సేకరించడం చేస్తారు. వివరించారు. ఒకవేళ మీకు ఈ ఫారమ్ అందకపోతే, భారత ఎన్నికల సంఘం ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించుకోవచ్చు. అని తెలిపారు. ఎస్ ఐ ఆర్ సర్వే విజయవంతం కావడానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహక రించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత బిఎల్వోలు తదితరులు వివిధ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఒకపక్క రోడ్డు వెడల్పు పనులు
# మరోపక్క రోడ్డుపై కంకర డస్ట్ ఏర్పాటు

- రాత్రి అయ్యిందంటే జంకుతున్న వాహనదారులు పాదాచారులు
- వీటిపై చర్యలు ఉండవా




**మనోహరాబాద్, 25 ( ప్రజా జ్యోతి)** టి జి ఐ సి పారిశ్రామిక అవార్డు నుంచి ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, రోడ్డు వెడల్పు పనులు జరుగుతుంటే ఒపక్క మరొక్కపక్క రోడ్డుపైననే కంకర డస్ట్ ఉప్పల్ గా ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత అని పలువురు ఆరోపిస్తున్నారు. ఓ పరిశ్రమకు చెందినవారు కంకర డస్ట్ ఏర్పాటు చేస్తే రోడ్డుపై మరొకపక్క కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు వెడల్ పనులు నత్త నడక నడుస్తున్నాయి. ఈ రెండిటి మధ్యన ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత వహించాలని పలువురు వాపోతున్నారు. గతంలో చూసినట్లయితే యాక్సిడెంట్ అయి ఓ వ్యక్తి మరణించిన విషయం తెలిసిందే. ఇలాంటప్పుడు రోడ్డుపై కంకర డస్ట్ ఏర్పాటు చేస్తే చర్యలు ఉండవని గురువారం, పలువురు ప్రజాభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వ్యసనాలకు బానిసైతే భవిష్యత్ అంధకారమే

- డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్
- తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు
- డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం
- డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 25:** తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడితే జీవితాన్నే కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, విద్యార్థులను హెచ్చరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్--మిషన్ పరివర్తన్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మెదక్ మండలం మంభోజిపల్లి గీత హైస్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా




ఎస్పీ మాట్లాడుతూ. విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తును నిర్దేశిస్తుందని, తాత్కాలిక ఆనందం, చెడు స్నేహాలు, ఆసక్తి కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ప్రస్తుతం కొందరు యువత డ్రగ్స్‌తో పాటు పెట్రోల్ వాసన పీల్చడం, వైట్నర్, నెయిల్ పాలిష్ వంటి రసాయన పదార్థాలను దుర్వినియోగం చేస్తూ కొత్త రకాల వ్యసనాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అలవాట్లు మెదడు, గుండె, ఊపిరితిత్తులు తదితర కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కొందరు మహిళలు కల్లు వంటి




మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల గర్భిణులు, శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. వ్యసనాలకు గురైన వారిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు సహకరించాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తులు సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కోల్పోయి చట్టవిరుద్ధ కార్యకలాపాల వైపు మళ్లే ప్రమాదం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో జరిగిన కొన్ని సంచలనాత్మక నేరాల ఉ దాహరణలతో మత్తు పదార్థాల దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్




విక్రయం, వినియోగం లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మద్దతుగా నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా మహిళా ఌ శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ), డిప్యూటీ జిల్లా వైద్య ఌ ఆరోగ్య అధికారి (డిప్యూటీ డీఎంహెచ్‌వో), జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, గీత హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఎండిన పైరు, మాడిన గుండె అల్లాదుర్గంలో రైతన్నకు కార్తె కన్నీళ్లు"



> "గడ్డి లేదు, నీరు లేదు అల్లాదుర్గంలో పశువులకు ఎండమావులే దిక్కు"
> "కార్తె మారినా కరువు తీరలేదు అల్లాదుర్గం మండలాన్ని దహిస్తున్న ఎండలు"

**అల్లాదుర్గం, జూన్ 25 (ప్రజాజ్యోతి)** "మృగశిర కార్తె వచ్చిందంటే మబ్బులు ముసురుకొని సన్నని జల్లులు పడాలి.. ఏరువాక సాగాలి.. కానీ ఇక్కడ నిప్పుల వాన కురుస్తోంది. భూమి నాగలికి లొంగడం లేదు.. విత్తనాలు మొలకెత్తకుండానే మాడిపోతున్నాయి. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో వాతావరణం రైతుల పాలిట యమపాశంగా మారింది. మృగశిర కార్తె ప్రవేశించి 14 రోజులు గడుస్తున్నా చినుకు జాడ లేదు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ ప్రకటించినా, అల్లాదుర్గం గడ్డ మాత్రం ఇంకా వర్షపు చుక్క కోసం నోరు తెరుచుకొని ఎదురుచూస్తోంది. దీంతో జూన్ రెండో వారం నుంచి 43-45 డిగ్రీల భానుడి భగభగలకు' లాంటి వేడి గాలులకు పొలాల్లో విత్తిన పత్తి, కంది మినుము, పెసర విత్తనాలు మొలకెత్తకుండానే మాడిపోతున్నాయి. రైతుల గుండెలు చెరువులై పారుతున్నాయి. పత్తి, సోయా కంది, మినుము, పెసర పంటలను సాగు చేసిన రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. "మృగశిరలో జల్లు పడితే జొన్న పైరు నడుము లేచి బలంగా వస్తుంది. గడ్డి కూడా బాగా వస్తుంది. కానీ ఈసారి రోహిణి కార్తె ఎండలు మృగశిరలోనూ కొనసాగుతున్నాయి. విత్తనం భూమిలోనే మాడిపోయింది. ఇక పశువులకు మేత కూడా దొరకని పరిస్థితి. వేయుల రూపాయలు ఖర్చు చేస్తే అంతా బూడిదలో పోసిన పన్నీరే" అని ఆయా గ్రామల రైతులు ఆవేదన చెందుతున్నారు. "మృగశిర కార్తెలో వాన చినుకు పడకపోతే రైతు గుండె చెరువు అవుతుంది. ఇప్పుడు మా గుండెలే ఎండిపోయి నెర్రెలు వారాయి. కళ్లల్లో నీళ్లు తప్ప చెరువులో నీళ్లు లేవు. ఈ దుర్భర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని అల్లాదుర్గం రైతులు, ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ హైమావతి
- దుద్దేడలో ఇంటింటి సర్వే పరిశీలన



**కొండపాక, జూన్ 25: (ప్రజా జ్యోతి):-** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఇంటింటి సర్వే ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో నమోదైన ప్రతి ఓటరికి బీఎల్‌వోలు జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ఓటర్లు తమ పూర్తి వివరాలతో ఫారాలను నింపి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. దేశంలో ప్రతి అర్హుడైన ఓటరికి ఒకే చోట ఓటు హక్కు ఉండాలనేదే ఎన్నికల సంఘం ఉద్దేశమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇంటింటి సర్వే సందర్భంగా బీఎల్‌వోలకు బీఎల్‌ఏలు పూర్తి సహకారం అందించాలని, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయపడాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీఎల్‌వోలకు సహకరించి, అవసరమైన వివరాలు మరియు ఫారాలను సమర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, బీఎల్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫైనల్స్‌కు దూసుకెళ్లిన పొల్కంపల్లి నరేందర్ జట్టు



**కొండపాక, జూన్ 25 ప్రజా జ్యోతి:** గజ్వేల్ ప్రీమియర్ లీగ్ (జీపీఎల్) సీజన్-1లో పొల్కం పల్లి నరేందర్--కుకునూర్‌పల్లి జట్టు మరోసారి తన సత్తా చాటింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో వెడ్డింగ్ ఎలెవన్ జట్టుపై అద్భుత విజయం సాధించి ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. మ్యాచ్ ఆరంభం నుంచే సమష్టి ప్రదర్శన కనబరిచిన కుకునూర్‌పల్లి జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించి ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం ప్రదర్శించింది. జట్టు ఆటగాళ్లు చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదల ప్రేక్షకులను ఆకట్టుకోగా, విజయంలో కీలక పాత్ర పోషించాయి. లీగ్ ప్రారంభం నుంచి వరుస విజయాలతో ముందుకు సాగుతున్న పొల్కం పల్లి నరేందర్--కుకునూర్‌పల్లి జట్టు ఫైనల్ పోరుకు సిద్ధమైంది. జట్టులోని ఆటగాళ్ల ఐక్యత, వ్యూహాత్మక ప్రణాళికలు, అభిమానుల ప్రోత్సాహమే ఈ విజయ యాత్రకు ప్రధాన కారణమని జట్టు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు మాట్లాడుతూ, తమకు అండగా నిలిచిన అభిమానులు, గ్రామస్తులు, క్రీడాభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఫైనల్స్‌లో పొల్కం పల్లి నరేందర్--కుకునూర్‌పల్లి జట్టు విజయం సాధించి జీపీఎల్ సీజన్-1 టైటిల్‌ను కైవసం చేసుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పల్స్ పోలియో
# కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- తొగుట వైద్యాధికారి రాధాకిషన్




**తొగుట, జూన్ 25 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలో ఈనెల 28 న నిర్వహించబడే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యాక్సినేటర్ లకు సూచించారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై తొగుట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం వ్యాక్సినేటర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం. ఈ సందర్భంగా నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నానుడితో పిల్లలను పోలియో వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యం బారి నుండి కాపాడడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, తొగుట మండలంలోని 2,800 పైచిలుకు ఐదు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరడం జరిగిందని 28న బూత్ లెవెల్ యాక్టివిటీ ఉంటుందన్నారు. పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోయిన చిన్నారులకు ఈ నెల 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలు వేయాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాములు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక తరగతుల ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగిందన్నారు.

## 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు
# ఓపీఎస్ అమలు చేయాలి

- పెరుమాండ్ల శ్రీనివాస్



**మిరుదొడ్డి, జూన్ 25, (ప్రజాజ్యోతి):** 2003 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) వెంటనే అమలు చేయాలని డీఎస్సీ-2003 పాత పెన్షన్ పోరాట సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం విలేకర్లతో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003 డీఎస్సీ ఉ పాధ్యాయులను ఓపీఎస్ పరిధిలోకి తీసుకువస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన ఆయన, తెలంగాణలో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2003లో నోటిఫికేషన్ వెలువడినప్పటికీ నియామకాలు ఆలస్యంగా జరగడంతో సీపీఎస్ పరిధిలోకి వెళ్లిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందన్నారు. ఈ విషయంలో తెలంగాణ హైకోర్టు ఉద్యోగులు, ఉ పాధ్యాయులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకుని, 2004 సెప్టెంబర్‌కు ముందు నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉద్యోగులు, ఉ పాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాల మహానాడు జిల్లా
## యూత్ అధ్యక్షుడిగా పత్తి రాజేందర్ నియామకం



**మిరుదొడ్డి, జూన్ 25,(ప్రజాజ్యోతి) :** మాల మహానాడు సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడిగా పత్తి రాజేందర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు మాల మహానాడు నాయకులు తెలిపారు. ఈ మేరకు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు లు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తి రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా యూత్ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన మాల మహానాడు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాలలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. యువతను సంఘటితం చేసి సామాజిక న్యాయం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు రాజేందర్‌కు శు భాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ బలోపేతానికి ఆయన సేవలు ఉ పయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్లన్నను దర్శించుకున్న
# నూతన ఎంపీడీవో శైలజదేవి

**కొమురవెల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి):-** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని నూతన ఎంపీడీవో ఎన్. శైలజదేవి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కొమురవెల్లి మండల కేంద్రానికి నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న శైలజ దేవికి ఆలయ అర్చకులు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ వర్మ, గ్రామ పంచా యతీ కార్యదర్శి కరుణాకర్ తదిత రులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి
- నార్సింగి సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి





**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓ లకు ప్రతి ఒక్కరు సహకరించాలి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టబడుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమము రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ పరిధిలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యుమరేషన్ ఫారములు అందజేస్తారు. ఇట్టి ఫారంలను పూర్తి చేసి సంతకం చేసి తిరిగి బూత్ లెవెల్ అధికారికి అందజేయవలసి ఉంటుంది, ఈ కార్యక్రమాన్ని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఇట్టి కార్యక్రమం గురించి క్షేత్రసడ పర్యటించి పరిశీలన చేసి బూత్ లెవెల్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీలలో ఉన్నవారు, అపార్ట్ మెంట్ వాసులు, ప్రజలు ప్రతి ఒక్కరు బిఎల్ఓ లకు సహకరించి ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమగ్ర ప్రత్యేక సవరణ గురించి ఓటర్లకు ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేయడానికి గాను సర్కిల్ కార్యాలయం ముందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడినది.

ఇట్టి హెల్ప్ డెస్కను 9959912483, 6305208497, 9666894787, 9030598708 నంబర్లలో సంప్రదించ వలసినదిగా కోరినారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభం

ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం తప్పనిసరిగా సమర్పించాలి: జంపన ప్రతాప్





**బోయినపల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** అత్యంత ప్రతిష్టాత్మకమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను న్యూ బోయినపల్లి సర్కిల్ కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఎన్నికల సిబ్బంది, బీఎల్వోలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, దాదాపు 25 సంవత్సరాల తర్వాత ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, నకిలీ మరియు డూప్లికేట్ ఓట్లను తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. "ఓటర్ ఐడీ ఉంది... గత ఎన్నికల్లో ఓటు వేశాం... మాకేం కాదు" అనే నిర్లక్ష్య ధోరణి వద్దని, ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారం తీసుకుని పూర్తి వివరాలతో నింపి సంబంధిత అధికారులకు తిరిగి అందజేయాలని సూచించారు. లేకపోతే ఓటు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ఓటర్ల వివరాలను 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ఓటు హక్కు లేని వారు లేదా తర్వాత కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో వంటి ఏదైనా ఒక ప్రభుత్వ గుర్తింపు పత్రాన్ని అధికారులకు చూపిస్తే సరిపోతుందని చెప్పారు. అలాగే ఫారంపై తప్పనిసరిగా పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాఫేదార్ గణేష్, ఆర్‌పీ మంజుల, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ఉల్లంఘనకు వనస్థలిపురంలో హోటల్స్ నిర్వాహకులకు శిక్ష




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 25 (ప్రజా జ్యోతి) :** నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా హోటల్స్ తెరిచి ఉంచడంతో హయత్ నగర్ మార్నింగ్ కోర్టు జడ్జి హోటల్ నిర్వాహకులకు శిక్ష విధించడం జరిగిందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఆటో నగర్ లోని గంగా జమున హోటల్ నిర్వాహకులు మంటూ కుమార్ యాదవ్, తుర్కయంజాల్ లోని స్వాగత్ హోటల్ నిర్వాహకులు రమేష్ లు అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా హోటల్స్ తెరిచి ఉంచడంతో నిబంధనల ఉల్లంఘనల కింద వారికి హయత్ నగర్ మార్నింగ్ కోర్టు జడ్జి కమ్యూనిటీ సర్వీస్ కింద ఐదు రోజుల శిక్ష విధించడం జరిగింది. గతంలోనూ వీరు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డారన్నారు. కమ్యూనిటీ సర్వీస్ కింద సోషల్ సర్వీస్ అనగా ట్రాఫిక్ రెగ్యులేషన్, వీధుల శుభ్రత వంటి సేవలు నిందితులు చేయవలసి ఉంటుందన్నారు. వనస్థలిపురం పరిధిలో ఉన్న ఎస్టాబ్లిష్మెంట్, హోటల్స్ మండీస్ టిఫిన్ సెంటర్స్ పాన్ షాప్స్ అర్ధరాత్రి దాటకముందే మూసి వేసుకోవాలని వారు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని కమ్యూనిటీ సర్వీస్ తో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

- సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన
- నార్సింగి సర్కిల్ నెక్నాపూర్ డివిజన్‌లో పర్యటించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన





**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఆదేశించారు.

ప్రతిరోజు – ఒక వార్డు కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ సృజన గురువారం నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నంపూర్ డివిజన్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో డివిజన్‌లో రోడ్డు వెడల్పు, డ్రైనేజీ, వర్షపు నీటి నిల్వ, పార్కుల అభివృద్ధి, వీధిదీపాల సమస్యలను స్థానికులు కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా ఇట్టి సమస్యలు పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత విభాగాల అధికారులకు కమిషనర్ సూచన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ,నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధికారులు, కాలనీ అసోసియేషన్ నాయకులు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం అవగాహన కార్యక్రమంతో విద్యార్థినుల్లో చైతన్యం

మహిళల భద్రతకు షీ టీం సేవలు కీలకం – షీ టీం ఇంచార్జ్ నర్సింహులు





**పరిగి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** మహిళలు, బాలికల భద్రతతో పాటు సమాజంలో నేరాల నివారణకు షీ టీం విభాగం నిరంతరం కృషి చేస్తోందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సీ హాస్టల్‌లో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా, కమ్యూనిటీ పోలీసింగ్, మద్యపాన నిషేధం, గంజాయి అలాగే డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థినులకు వివరించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్, మహిళల సహాయానికి 181 షీ టీం హెల్ప్‌లైన్, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీలు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. విద్యార్థినులు తమ చుట్టూ జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, భద్రతా చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ మాధవి, హాస్టల్ విద్యార్థినులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు షీ టీం సిబ్బంది సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు.

## పరిగి సబ్ జైలులో నషా ముక్త్ భారత్ అభియాన్" వాల్ పోస్టర్‌ని ఆవిష్కరణ

యువత ఈ మాదక ద్రవ్యాల బారినపడితే జీవితం అంధకారం : జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్





**పరిగి, జూన్ 25 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 22 నుండి 26 వరకు చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం పరిగి సబ్ జైలులో జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ చే "నషా ముక్త్ భారత్ అభియాన్" వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక యువత అని అటువంటి యువత ఈ మాదక ద్రవ్యాల బారినపడి జీవితం అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ మాదక ద్రవ్యాల వ్యసనపరులలో మానసిక స్థితిలో మార్పులు, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం నిద్ర లేమి సమస్యలు అలాగే ఇతర మానసిక సమస్యలు తలెత్తుతాయని, మెదడు సహ ఇతర అవయవాలకు నష్టం కలిగి వ్యాధుల ప్రమాదం పెరగడం రోగ నిరోధక శక్తి బలహీనపడటం, జ్ఞాపకశక్తి ఏకాగ్రత లోపించడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరంగా పొదుపులు కోల్పోవడం, ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేక ఇతరులపై ఆధారపడవలసిన పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. కావున ఈ మాదకద్రవ్యాల పైన అవగాహన కలిగి ఉండి డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంక ల్పంలో మనమందరం భాగస్వాములము కావాలని అన్నారు. ఈ మాదకద్రవ్యాల వ్యసనం నుండి కోలుకోవడం సాధ్యమేనని సరైన చికిత్స పద్ధతులతో చాలా మంది వ్యసనాన్ని అధిగమించి తమ జీవితాలను తిరిగి చక్కదిద్దుకున్నారని ఇటువంటి వారికిడి అడిక్షన్ సెంటర్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ రాష్ట్రశీలో ఉన్నటువంటి సెంట్రల్ జైళ్ల లో నివృత్తి డి అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల రహిత జీవితం వైపు మార్గనిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది గౌస్ పాషా, పరిగి ప్రభుత్వ ఆసుపత్రి ఐ. సి. టి.. సి కౌన్సిలర్ శోభన తోపాటు జైలు సిబ్బంది హరికృష్ణ, ఫయాజ్, అనిల్ పాల్గొన్నారు.

- విద్యార్థులపై పుస్తకాల మోత తగ్గించాలి
- మండల విద్యాధికారిని కలిసిన
- విద్యార్థి, ప్రజా సంఘాల సంఘాల వినతి





**తాండూర్ జూన్ 25 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్ల ఫీజులను వెంటనే నియంత్రించాలని ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తాండూరు మండలం విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, టిఎస్ యం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వహబ్,ఎస్సీ, ఎస్ టి,,బిసి, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ఏటా పెరుగుతున్న ప్రైవేటు, కార్పొరేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా పుస్తకాలను అధిక ధరలకు విక్రయించి తల్లిదండ్రుల పై భారం మోపుతున్నారని మండిపడ్డారు. బ్రాంచీల పేరుతో నెలకొల్పిన శ్రీ చైతన్య, నారాయణ, ది మాస్టర్ మైండ్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూనిఫామ్స్, బ్యాగులు, పుస్తకాలను నిర్ణయించిన ధరలకంటే అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. ఏకంగా ఒక్కొక్కో తరగతికి రూ 8000 వేల రూపాయల నుండి రూ 15వేల రూపాయల వరకు వసూల్ చేస్తున్న పరిస్థితి నెలకొందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసే దిశగా ప్రణాళిక చేసుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న కూడ స్థానిక విద్యాధికారులకు గాని జిల్లా విద్యాధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతి పొందని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సేన కో కన్వీనర్ రాజుకుమార్, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు మగ్దూమ్ ,పిడిఎస్ యు తాండూర్ డివిజన్ అధ్యక్షుడు నవీన్, ఎండి పయాజ్ తదితరులు పాల్గొన్నారు.







- సైబర్ నేరాలు, డ్రగ్స్ పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
- అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- ఫ్యూచర్ సిటి పోలీస్ కమిషనర్ తరుణ్ జోష్
- శంషాబాద్ మండలం కాచారంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న ఫ్యూచర్ సిటి పోలీస్ కమిషనర్ తరుణ్ జోష్, చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, ఈగల్ ఫోర్స్ ఎస్పీలు గిరిధర్,సీతారాం

**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఫ్యూచర్ సిటి పోలీస్ కమిషనర్ తరుణ్ జోష్ పేర్కొన్నారు. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం పాల్గొన్న ఫ్యూచర్ సిటి పోలీస్ కమిషనర్ తరుణ్ జోష్, చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, ఈగల్ ఫోర్స్ ఎస్పీలు గిరిధర్,సీతారాం అవగాహన కల్పించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా సైబర్ నేరాలు పెరిగిపోయాయని సోషల్ మీడియా వల్ల ఎంతోమంది డబ్బులు పోగొట్టుకున్నారన్నారు. ఎవరికైనా అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చిన ఎస్ఎంఎస్లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు చెడు అలవాట్లకు పడకుండా శ్రద్ధతో చదువుకోవాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక మానసిక కష్టాలు యువత డ్రగ్స్, గంజాయి ఉచ్చులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మొబైల్ వినియోగంలో ఓటీపీలు, ఫేక్ లింకులు, ఆన్లైన్ లావాదేవీలపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు హెల్మెట్, సీట్ బెల్ట్, వినియోగం మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి కిషన్, శంషాబాద్ నరేందర్ రెడ్డి, వర్ధమాన్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రజలు సహకరించాలి

చైర్ పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుండి ఇంటింటి ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలంతా సహకరించా లని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. గురువారం 16వ వార్డులో ప్రారంభమైన ఇంటింటి సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బిఎల్ఏలు ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సవరణ ప్రక్రియను క్రమంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా వృద్ధులకు దివ్యాంగులకు, నిరక్షరాస్యులకు ప్రతి అంశాన్ని వివరించి పారదర్శకంగా ఎస్ఐఆర్ ను నిర్వహించాలని కోరారు. ప్రజలు తమ ఇళ్ల వద్దకు వచ్చే బిఎల్ఏలకు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని అన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులకు సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. బిఎల్ఎలు ప్రతి ఇంటిని సందర్శిస్తారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయుబ్ బిఎల్ఎ ఎన్యూమారేటర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓటరు జాబిత రూపకల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

– డిప్యూటీ తాసిల్దార్ మహేష్



**బంట్వారం,జూన్ 25 (ప్రజాజ్యోతి):** ఓటరు జాబిత రూపకల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిప్యూటీ తాసిల్దార్ మహేష్ అన్నారు, గురువారం బంట్వారం మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 253 లో స్వయంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, బిఎల్ఓ లు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అదేవిధంగా నకిలీ ఓట్లను తొలగించాలని, ప్రతి ఒక్కరూ బిఎల్వోల నుండి ఎన్యూమరేషన్ ఫాతారను తీసుకొని తమ వివరాలను నమోదు చేసి ఓటు హక్కును పొందాలని అన్నారు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటు హక్కును ఈ కార్యక్రమంలో పొందవచ్చు అని తెలియజేశారు, స్థానిక ఓటర్లు బిఎల్ఓ లకు సహకరిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, బిఎల్ఓ నుర్నంపల్లి నర్సమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అర్హుడైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు

- మున్సిపాలిటీ బూత్ లెవల్ ఏజెంట్స్ కర్రోల్ల సురేందర్,చింత సాయి తేజేశ్వర్
- కొత్తూరు మున్సిపల్‌లో ప్రారంభమైన (ఎస్ఐఆర్) ప్రక్రియ



**కొత్తూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపట్టినట్టు మున్సిపాలిటీ బూత్ లెవల్ ఏజెంట్స్ కర్రోల్ల సురేందర్, చింత సాయి తేజేశ్వర్, హసేన్ అన్నారు. గురువారం కొత్తూరు మున్సిపల్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను మున్సిపాలిటీ బూత్ లెవల్ ఏజెంట్స్ కర్రోల్ల సురేందర్,చింత సాయి తేజేశ్వర్, హసేన్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తరచూ వలసలు వెళ్లడం వల్ల ఒకే ఓటరు రెండుచోట్ల నమోదు కావడం, చనిపోయిన వారి పేర్లు జాబితాలోనే ఉండటం వంటి లోపాలను సరిదిద్దడమే ఈ ప్రత్యేక డ్రైవ్ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ నరసింహ, బిఎల్ఓ సహజాది బేగం, అనిత,అరుంధతి, ఉమారాణి, సబిత, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిల్ ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్

**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** బ్రిటిష్ కౌన్సిల్ భారతీయ విద్యార్థులను జూలై 16 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు(ఐ.ఎస్.టీ) నిర్వహించే స్టడీ యూకే ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్ వర్చువల్ సమావేశంలో పాల్గొనాలని ఆహ్వానించింది. యూకే ఉన్నత విద్యా సంస్థల నుంచి 2026 ఆటం, వింటర్ ఇన్‌టేక్‌కు షరతులతో కూడిన లేదా షరతులు లేని ప్రవేశ ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బ్రీఫింగ్‌లో వీసా దరఖాస్తులు, వసతి, ప్రయాణ సన్నాహాలు, ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సు, విద్యార్థి జీవితం వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. అలాగే యూకే వీసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్(యూకేవీఐ) ప్రతినిధులు విద్యార్థి వీసా ప్రక్రియపై తాజా సమాచారాన్ని పంచుకోనుండగా, బ్రిటిష్ యూనివర్సిటీస్' ఇంటర్నేషనల్ లియసన్ అసోసియేషన్(బియూఐఎల్ఏ), యూకేలోని ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోనున్నట్లు పేర్కొన్నారు.



## రహీంఖాన్ పేట గ్రామంలో పేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి

### టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

ఇల్లంతకుంట జూన్ 25(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రహీంఖాన్ పేట గ్రామంలోని పేద కుటుంబం బత్తిని.ముత్తయ్య గౌడ్ – మంజుల గారి కుమార్తె అఖిల – శేఖర్ గౌడ్ ల వివాహానికి టేక్ మంచాలు 10000 వేల రూపాయల వస్తువులను బి టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతు



ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయలు చేస్తునేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ సేవా ప్రతినిధులు, యువకులు సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవప్రతినిధులు బత్తిని.స్వామి , చుక్క.రమేష్ , కముటము.కనుకయ్య , రెబ్బల.వెంకటేశం , బత్తిని.రాజేశం , బత్తిని.మహేందర్ , బత్తిని.రమేశ్ , బత్తిని.మధుసూదన్ , బత్తిని.పర్శరం , పుదారి.సంత్ , బత్తిని.అజయ్ , బాంగోని.శ్రీనివాస్ , మల్లయ్య , మహేస్ లు నూతన వధువును ఆశీర్వదించినారు.

## ముస్తాబాద్ నూతన ఎంఈఓగా అంబటి రవీందర్ బాధ్యతల స్వీకరణ

ముస్తాబాద్, జూన్ 25: ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ)గా అంబటి రవీందర్ (జీహెచ్ఎం–II) గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఇన్‌చార్జ్ ఎంఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు.
ఈ సందర్భంగా అంబటి రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల నమోదు సంఖ్య పెంపు, పాఠశాలల్లో మౌలిక



సదుపాయాల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారంతో సమిష్టిగా పనిచేస్తానన్నారు.నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన అంబటి రవీందర్‌ను ఎంఆర్సీ సిబ్బంది, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లాటరల్ ఎంట్రీ అర్హత అభ్యర్థుల జాబితా విడుదల

చొప్పదండి ,జూన్ 25 (ప్రజా జ్యోతి):
చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో Xl తరగతి లాటరల్ ఎంట్రీ అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను గురువారం ప్రకటించారు. 2026 – 27 విద్యా సంవత్సరం XI తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన లాటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్ష గత ఫిబ్రవరి 7న నిర్వహించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు 29 జూన్ ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహించబడే కౌన్సిలింగ్కు హాజరు కావాలని కోరారు. విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలను వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ధర్మారం,జూన్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు



సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి,ఉప సర్పంచ్ గట్టమ్మ,వార్డు సభ్యులు బాలయ్య,సుజాత రవి, శ్రీకాంత్, గాయత్రి సత్తయ్య, లక్ష్మి, ఐలయ్య,మధుకర్, శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి నాగరాజు,నాయకులు తిరుపతి, శ్రీనివాస్, నాగరాజు,సంతోష్,రవి, సత్తయ్య,వెంకన్న,మైసయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.....

ఎల్లారెడ్డిపేట జూన్ 25( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం రోజు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్లోని పరిసరాలను సామాగ్రిని పరిశీలించారు. అనంతరం పోలీసులు మారకద్రవ్యాల వ్యతిరేకత అవగాహన వారోత్సవాల సందర్భంగా చిన్ననాటి నుండి పౌర బాధ్యతలు



భావము భద్రత మారకద్రవ్యాలను తీసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు సలహాలు పోలీసులు అందించారు. ఎస్సై 2 రజాక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసులు మరియు ప్రజల మధ్య నమ్మకాన్ని పెంచడంతో కీలకపాత్ర పోషిస్తాయని భవిష్యత్ తరాలకు బాధ్యతగల పౌరులు బలమైన పునాది అని అన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.

### ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి

కరీంనగర్ బ్యూరో,జూన్ 25 (ప్రజాజ్యోతి ): ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కరీంనగర్ నగరంలోని 46వ డివిజన్ ప్రగతినగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల సేకరణ చేపడుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు.. ఎన్ని గంటలకు ప్రారంభించారు. కార్యాచరణ ప్రణాళిక ఎలా రూపొందించుకుంటు న్నారు. త్వరగా పూర్తి చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుం దని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకుంటే కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర శాఖల సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంక్షేమ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సేవలను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.
ఒక నిర్దిష్ట షెడ్యూల్, ప్రణాళిక ప్రకారం ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయాలని, అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం చేరేలా చూడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ( సర్) ను వేగవంతంగా పూర్తి చేయాలి. కమీషనర్

కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 25 (ప్రజా జ్యోతి ):–
ఓటర్ల సమగ్ర సవరణను వేగవంతంగా పూర్తి చేసేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం పలు విభాగాల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు నగరపాలక సంస్థ పలు విభాగాల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ జాబితా సవరణ వేగవంతం, బిఎల్ఓలకు అదనపు సిబ్బంది నియామకం పై సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ..ఓటరు నమోదు, మార్పులు–చేర్పుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు గానూ, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బిఎల్ఓలకు నగర పాలక సంస్థ సిబ్బందిని అదనంగా అనుసంధానం చేయాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అదనంగా అవసరమైన సిబ్బందిని తక్షణమే నిమాయించాలని సెక్షన్ వారిగా అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారిగా పని చేస్తున్న సానిటేషన్ జవాబలు, ఎస్సెలతో పాటు మిగితా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మరణించిన వారి పేర్లు, ఒకే ఇంటి నంబరుపై ఉన్న డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించి, పారదర్శకంగా తుది జాబితాను సిద్ధం చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా చేర్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. "ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుని.... క్షేత్రస్థాయి పరిశీలన నిరంతరం జరగాలన్నారు. నిర్దేశిత గడువులోగా సర్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కమీషనర్లు సువార్త, ఆ యాజ్ఞ, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్, డీసిపి బషీరొద్దిన్, ఏసిపిలు శ్రీధర్, ఎంహెచ్ఓ సుమన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.



## నిరంతర ప్రక్రియగా రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు.

### ఫుట్ పాత్ ఆక్రమణల పై నగరపాలక సంస్థ ప్రత్యేక డ్రైవ్.

కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 25(ప్రజా జ్యోతి,):–
నగరంలో పాదచారుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణే ధ్యేయంగా ఫుట్ పాత్, రోడ్డు ఆక్రమణల పై చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ను నగరపాలక సంస్థ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తుంది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలోని అన్ని ప్రధాన గల్లీల్లో టౌన్ ప్లానింగ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులు సిబ్బంది సమన్వయంతో రోడ్లు, ఫుట్ పాతుల ఆక్రమణలను తొలగించారు. రోడ్లు, ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న దుకాణాలతో పాటు బోర్డులను, తాత్కాలిక షెడ్లను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఫుట్ పాత్ లు కేవలం పాదచారులు నడవడానికి మాత్రమేనని, వాటిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు వ్యాపారులు తరుచుగా ఫుట్ పాత్ లను ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యాపారం చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తప్పవని వారు. ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ ను నగర వ్యాప్తంగా నిరంతరంగా కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఏసీపి వేణు, శ్రీధర్, టిపిఎస్ తేజశ్వనీ, టిపిబివోలు నవీన్, సాయి చరణ్, సాయి కిరణ్, ఖాధర్ మొహియుద్దీన్, డిఆర్ఎఫ్ ఇంచార్జ్ లక్ష్మన్ చైన్ మెన్ లు పాల్గొన్నారు.





## మీ ఓటు మీ భవిష్యత్తు ఓటరు జాబితా సవరణకు గ్రామస్తులకు పిలుపు,

శంకరపట్నం, జూన్25 (ప్రజా జ్యోతి)
శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని గ్రామ అధికారులు, రాజకీయ నాయకులు కోరారు. బీఎల్ఓ మాట్లాడుతూ పేరు మిస్సయిన వారు కొత్త ఓటు కోసం, చిరునామా మారిన వారు ద్వారా అడ్రస్ మార్పు కోసం, మరణించిన వారి పేర్లు తొలగింపు కోసం ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్, వయసు ధృవీకరణ పత్రం, చిరునామా రుజువు జత చేయాలి. అని తెలిపారు. పాల్గొని మాట్లాడుతూ ఓటు మన హక్కు. ఓటు లేకుంటే పథకాలు, నాయకులను ప్రశ్నించే అవకాశం కోల్పోతాం. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు పేరు నమోదు చేసుకోవాలి. పెళ్లై పేరు మారిన మహిళలు, వేరే ఊరి నుంచి వచ్చిన వారు కూడా జాబితాలో పేరు చేర్పించుకోవాలిఅని పిలుపునిచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా బీఎల్ఓతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తాం. ఎవరికైనా ఫారం నింపడంలో ఇబ్బంది ఉంటే పంచాయతీలో సహాయం చేస్తాం అని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష భాస్కర్ ఉప సర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు సునీత గ్రామస్తులు పాల్గొన్నారు.
పంచాయతీలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఫారాలు పంపిణీ చేశారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి పేర్లు చెక్ చేసుకుని దరఖాస్తులు సమర్పించారు.



## ఎస్ఐఆర్ పై మంత్రి పొన్నం చౌకబారు విమర్శలు మానుకోవాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి

చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం లో గురువారం బూత్ లెవల్ అధికారులు ఓటర్ల గృహాలు సందర్శించి వారికి ఎస్ఐఆర్ ఫారంలు అందిస్తూ అవగాహన కల్పించారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి తన కుటుంబ సభ్యుల యొక్క ఎస్ఐఆర్ ఫారం లు నింపి అధికారులకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్ఐఆర్ వల్ల ఓట్లు పోతాయని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ ఉంటే కేవలం బంగ్లాదేశీ రోహింగ్యాల ఓట్లు కాపాడటం కోసం కోసం పొన్నం ప్రభాకర్ చౌకబారు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు గవర్నర్ ను, మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఎస్ఐఆర్ మరింత పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన విషయం గుర్తు చేశారు.కేరళలో డూప్లికేట్ ఓట్లు తగ్గిపోవడం వలన కాంగ్రెస్ పార్టీకి మేలు జరిగిందని శశి థరూర్ పేర్కొన్నారని, సుప్రీంకోర్టు ఎస్ఐఆర్ ను సమర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేసిన పిటిషన్లు కొట్టి వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ఏస్ఐఆర్ లో ఏ ఒక్క అర్హుడైన ఓటర్ తన ఓటు కోల్పోయిన దాఖలా లేదని ,కేవలం మరణించిన వారివి, రెండు సార్లు నమోదు అయిన డూప్లికేట్ ఓట్లు మాత్రం తగ్గుతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు.అంతేకాక ఎస్ ఐ ఆర్ లో పాల్గొనే ఎన్నికల అధికారులు బిఎల్వోలుసూపర్వైజర్లు, మండల డివిజనల్ జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులని, మీరు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పని చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులని మరి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు నమోదు చేసే ఓట్లపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు విశ్వాసం లేకపోవటం విడ్డూరమని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో చొప్పదండి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి...సీపీ గౌస్ ఆలం

### కరీంనగర్‌లో ఘనంగా యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ కార్యక్రమం

### కలెక్టరేట్ నుంచి పరేడ్ గ్రౌండ్ వరకు భారీ అవగాహన ర్యాలీ

కరీంనగర్ క్రైం,జూన్ 25,ప్రజాజ్యోతి:
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కరీంనగర్‌లో భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు.




కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గీతాభవన్ చౌరస్తా మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు సాగింది. వివిధ కళాశాలల విద్యార్థులు, నర్సింగ్, మెడికల్ కాలేజీల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వీధి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి పెను ముప్పుగా మారిందన్నారు. యువత ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు, శారీరక వ్యాయామాలపై దృష్టి పెట్టాలని సూచించారు.కరీంనగర్‌ను డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ వీక్‌లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం అధికారులు,విద్యార్థులు కలిసి డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.ప్రత్యేక సంతకాల బోర్డుపై సంతకాలు చేసి డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి తమ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సరస్వతి,ఇతర అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం కాదు.. పక్కా హత్యాయత్నమే

### సీసీటీవీ ఫుటేజీలతో బయటపడిన కార్పొరేటర్ హత్య కుట్ర

### త్రీటౌన్ పోలీసుల చాకచక్యం.. వారం రోజుల్లో కేసు ఛేదన

కరీంనగర్ క్రైం,జూన్ 25,ప్రజాజ్యోతి:
నగరంలోని 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్‌పై జరిగిన హత్యాయత్నం కేసును కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. తొలుత రోడ్డు ప్రమాదంగా కనిపించిన ఈ ఘటన వెనుక పథకం ప్రకారం హత్యాయత్నం జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 17 రాత్రి సుమారు 11 గంటల సమయంలో కిసాన్‌నగర్‌లోని రామనయ్య టిఫిన్ సెంటర్ సమీపంలో సోమిడి వేణు ప్రసాద్ తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన తెలుపు రంగు కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట దీనిని సాధారణ రోడ్డు ప్రమాదంగా భావించినప్పటికీ, కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సంఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు.దర్యాప్తులో కారు కదలికలు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీలు,ఇతర



సాక్ష్యాలను సేకరించి విచారణ జరిపారు.ఈ క్రమంలో సుంచు కిషోర్,సుద్దాల ప్రణయ్ అలియాస్ జానీ అనే ఇద్దరు వ్యక్తులు పూర్వ వైరం కారణంగా వేణు ప్రసాద్‌ను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు తేలింది.నిందితులు బాధితుడి రోజువారీ కదలికలను గమనించి, ఘటన జరిగిన రోజు అతడిని వెంబడించి టయోటా గ్లాంజా కారుతో ఉద్దేశపూర్వకంగా ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టినట్లు పోలీసులు గుర్తించారు.ప్రమాదం తర్వాత బాధితుడు మరణించాడని భావించి నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు వెల్లడించారు.విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 24న నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన టయోటా గ్లాంజా కారు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టంలోని సెక్షన్ 109 రీడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు.

# ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా..!

- ప్రజాప్రతినిధులు పట్ల నిర్లక్ష్యం తగదు
- విద్యుత్ అధికారుల పై సర్పంచ్ ఆగ్రహం





**నేలకొండపల్లి, జూన్ 25 ప్రజా జ్యోతి :** విద్యుత్ శాఖ అధికారులు.. ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా అని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి ప్రశ్నించారు. మండలం లోని మంగాపురంతండా లో విద్యుత్ సమస్యల పై గురువారం గ్రామంలో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...పంచాయతీ నర్సరీ లో ట్రాన్స్ఫార్మర్. కోసం నాలుగు నెలల క్రితం డీడీ లు చెల్లించామని పేర్కొన్నారు. కానీ నేటి వరకు ఆ సమస్య ను పట్టించుకోలేదన్నారు. గ్రామంలో ఇటీవల విద్యుత్ స్థంభాలు విరిగి ప్రమాదకరంగా ఉన్నప్పటకీ పనులు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి... ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసినా గోడు పట్టించుకునే వారు లేరన్నారు. ప్రజాప్రతినిధులు సమస్యలు చెబితే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు, రైతుల ప్రాణాలు పోయే వరకు స్పందించరా అని ప్రశ్నించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు. విద్యుత్ అధికార్లు నిర్లక్ష్యం పై రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి ఉన్నారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



**సత్తుపల్లి జూన్25(ప్రజా జ్యోతి)** పట్టణంలోని 18 వ వార్డులో గల ఉపేంద్ర సాయి,లాస్య హేమ వివాహం, జే కన్వెన్షన్ లో జరిగిన నితిన్, నందినీల నిశ్చయ తాంబూలానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు హాజరై కాబోయే నూతన వధువు వరులను ఆశీర్వదించి, అక్షింతలు వేశారు. నిండు నూరేళ్ళు,అష్టైశ్వర్యాలు ఆరోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా దీవించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

– మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి





**పినపాక, జూన్ 25(ప్రజాజ్యోతి)** యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సూచించారు. గురువారం శ్రీవిద్య జూనియర్ కళాశాలలో డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఆంటీ–డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా లేదా వినియోగంపై ఏవైనా అనుమానాలు, సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పీర్ల మాన్యాన్ని స్వాహా చేసిన మాయలోడు.!

- మంత్ర తంత్రాలతో అమాయక ప్రజలను దోచుకుంటున్న దొంగ స్వామి
- అనారోగ్యం ఉందని పోతే చేతబడి జరిగిందని భయపెట్టి లక్షల్లో వసువులు చేస్తున్న వైనం
- చోద్యం చూస్తున్న అధికారులు



**కొణిజర్ల 25 ప్రజాజ్యోతి** కొణిజర్ల మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామ రెవెన్యూలోని సర్వే నెంబర్ 573, 574, గల భూమి16:30 ఎకరాలు జాగీర్దార్ కాలంలో అప్పటి ప్రభుత్వం గ్రామ పీర్ల మాన్యానికి దానం చేశారు. ఆ భూమిని నాలుగు ముస్లిం కుటుంబాలు సాగు చేసుకుని, ప్రతి ఏట కవులు, మాన్యానికి చెల్లిస్తున్నారు. ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ కి కూతవేటు దూరంలో ఉన్న ఆ భూమి మార్కెట్ విలువ 40 కోట్ల వరకు ఉంది. మాన్యం భూముల మీద అమ్మపాలెం గ్రామానికి చెందిన ఓ మంత్రగాడి కన్ను పడింది. రాజకీయ నాయకుల అండతో విక్రయించడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో కొంతమంది గ్రామ యువకులు కోర్టులో కేసు వేసినారు దాంతో, ఆ భూమిని వక్ఫ్ బోర్డ్ స్వాధీనం చేసుకున్నారు. కొన్నేళ్లపాటు రైతులు సాగులోనే ఉన్నప్పటికీ, ఇటీవల స్థానిక ఎన్నికల్లో గెలిచి, ప్రజాప్రతినిధి కావడంతో అడ్డగోలుగా బరితెగించి, బడా రాజకీయ నాయకుల అండతో ఆభూమిని ఇటీవల కాలంలో మధిర ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారివద్ద నాలుగు కోట్లు అడ్వాన్స్ తీసుకొని విక్రయించి సొమ్ము చేసుకున్నారు. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి గుట్టు చప్పుడు కాకుండా ముస్లింల సమిష్టి ఆస్తిని విక్రయించడంతో గ్రామస్తులు కోర్టుకెళ్లారు ఈ విషయం వెలుగులోకి రాకుండా మాయలోడు అన్ని విధాల ప్రయత్నాలు చేసుకుంటున్నాడు. అధికారులు స్పందించి నిజాలు బయటికి తీసి ప్రభుత్వ భూమిని అమ్మటానికి ప్రయత్నించిన మోసగాడిని శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. భూ కుంభకుణంతో పాటు మంత్రాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి, అనేక అక్రమాలకు పాల్పడి కోట్లు గడించినట్టు తెలిసింది. ఆయన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వరుస కథనాలతో మాయలోడి బాగోతం ప్రజా జ్యోతి బట్టబయలు చేస్తుంది.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు జులై 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇంటర్మీడియట్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పీ.హెచ్.డబ్ల్యూ-ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2022 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని,గతంలో దరఖాస్తు చేసుకొని ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 10 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఓటరు జాబితా సవరణలో మొదటి దశను పకడ్బందీగా నిర్వహించాలి
- ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలి
- పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలి
- జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓకు వివరాలు నమోదు చేసిన వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే హౌస్–టు–హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 46వ డివిజన్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బీఎల్ఓ జిల్లా కలెక్టర్‌కు వ్యక్తిగత ఎన్యుమరేషన్ ఫారమ్‌ను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా ఫారమ్‌లో వివరాలు నమోదు చేసి అధికారులకు తిరిగి సమర్పించారు. ఎస్ఐఆర్ కార్యక్రమ నిర్వహణ, ఫారమ్‌ల పంపిణీ, సేకరణ విధానాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత గల ఓటరును గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా పారదర్శకమైన,ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఎన్నికల సంఘానికి క్షేత్రస్థాయి ప్రతినిధులుగా వ్యవహరిస్తారని, వారి పని తీరుపైనే ఈ కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసే సమయంలో ప్రజలకు తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ, కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో మొదటి నాలుగు నుంచి ఐదు రోజులలోపు ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఫారమ్‌లను అందజేసే సమయంలో వాటిని పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, తదుపరి సందర్శనలో వాటిని సేకరిస్తామని స్పష్టం చేయాలని చెప్పారు. ఫారమ్‌లు సమర్పించని పక్షంలో సంబంధిత వ్యక్తుల పేర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో కనిపించవని ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు లేదా ఫారమ్‌లు స్వయంగా నింపలేని వారికి బీఎల్ఓలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఓటరుకి తప్పని సరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని, ఇంట్లో లేని సందర్భాల్లో కనీసం మూడు సార్లు సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫారమ్ పంపిణీ జరిగినట్లు రసీదు లేదా ఇతర ఆధారాలు భద్రపరచుకోవాలని తెలిపారు.2002 ఓటరు జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న అర్హులైన ఓటర్ల నుంచి ఈ దశలో ఎలాంటి సహాయక పత్రాలు తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉంటాయని, ఫారమ్‌లు ఇవ్వని వారి పేర్లు జాబితాలో కనిపించకపోవచ్చని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో నివాసం మారిన వారు, అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు, కొత్తగా వచ్చిన నివాసితుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. ఇతర నియోజక వర్గాల్లో ఓటర్లుగా ఉన్నవారిని ఫారమ్–8 ద్వారా ఓటు బదిలీ చేయించే చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడికి ఫారమ్–6 అందించి కొత్త ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎవరైనా ఓటరు మరణించినట్లు, నివాసం మార్చుకున్నట్లు లేదా అక్కడ నివసించడం లేదని సమాచారం వచ్చినప్పుడు తగిన ఆధారాలు, స్థానికుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, సరైన ధృవీకరణ లేకుండా ఏ ఓటరు పేరును తొలగించరాదని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణలో పారదర్శకత, నిష్పాక్షికత తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు రాబోయే మూడు నెలలపాటు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరుని చేరుకుని వారి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఈఆర్వోలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఫారమ్‌ల పంపిణీ నుంచి సేకరణ వరకు ప్రతి దశలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలు తమ సాధారణ విధులతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎస్ఐఆర్ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి
- క్రిటికల్ కేర్ భవనం పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి
- పరిశుభ్రత, పారిశుధ్యం, రోగులకు మెరుగైన సేవలు, మర్యాదపూర్వక వైఖరిపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా విడివోస్ కాలనీలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు.అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే,వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్, వైద్య శాఖ అధికారులు, తదితరులు వున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో వైద్యాధికారి వెంకటేష్ పిలుపు

**టేకులపల్లి, జూన్ 25,ప్రజాజ్యోతి:** ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కోసం మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ వేపూరి రవీందర్ నాథ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ,0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లల్లో పోలియో వ్యాధిని నివారించేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని మరింత బలోపేతం చేయడమే పల్స్ పోలియో కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఒకే రోజు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. సాధారణ టీకాల కార్యక్రమంలో అందించే పోలియో వ్యాక్సిన్‌కు అదనంగా ఈ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలో మొత్తం 4,562 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు 5 రూట్లు, 50 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల సహకారంతో ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మట్టా సరోజిని, ఏపీఓ శ్రీనివాస్‌రావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య, గుజ్జా విజయ, కౌసల్య సింగ్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు లక్ష్మి, నిర్మల, వాసవి తదితరులు పాల్గొన్నారు.



# అందోల్‌లో పలు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి దామోదర్

అందోలు, జూన్ 25 (ప్రజాజ్యోతి): అందోల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి





దామోదర్ రాజనరసింహ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖసంతోషాల మధ్య కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలిసి అభినందనలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో వివాహ వేడుకల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరడిగుంట-మక్తగూడెం అభివృద్ధికి కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్

అందోలు, జూన్ 25 (ప్రజాజ్యోతి): నేరడిగుంట–మక్తగూడెం గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గ్రామ సర్పంచ్ వొగ్గు



సాయికిరణ్ యాదవ్ గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల విస్తరణ, పారిశుద్ధ్య చర్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో సర్పంచ్ సాయికిరణ్ యాదవ్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సవివరంగా చర్చించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వగా, ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నేరడిగుంట–మక్తగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషించడం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ భేటీతో గ్రామ అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషి చేద్దాం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు**

**మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత చైతన్యం అవసరం : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

సంగారెడ్డి,ప్రజా జ్యోతి జూన్ 25 : ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో, యువత భవిష్యత్తుకు మాదకద్రవ్యాల రహిత సమాజం అంతే అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)పై ఓటర్లలో అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాలను నిర్మూలించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ గెస్ట్ హౌస్ వరకు గురువారం నిర్వహించిన 2కె రన్‌ను వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా,




ఖచ్చితంగా రూపొందిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలని, చిరునామా మార్పులు, పేరు సవరణలు, ఇతర వివరాల నవీకరణ కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేటి నుంచి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, ప్రజలు సరైన వివరాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని పేర్కొంటూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు 'నో' చెప్పి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ 2కె రన్‌లో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, సాంస్కృతిక సారథి కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పూడికతీత ముసుగులో అక్ర మ మొర్రం తవ్వకాలు.. చోద్యం చూస్తున్న అధికారులు

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో మొర్రం త వ్వ కాలు విచ్చలవిడి జరుగుతున్నాయి. అధికారుల నిర్ల క్ష్యం అసమర్థత వల్ల అధిక ధరలు ఉండడం వల్ల దొంగ చాటున ఎలాంటి అనుమతులు తీసు కోకుండా అక్రమార్కులు మొ ర్రంను జెసిబిలు, ఎక్స్ కవేట ర్ లతో బహిరంగంగా తవ్వు తూ విక్రయించు



అక్రమా ర్కులు ఎక్కడపడితే అక్కడ మొర్రం తవ్వుతూ బొందల గ డ్డలగా మారుస్తున్నారు. చివ రికి చెరువులను సైతం వదల డం లేదు. ఇచ్చోడ మండల కేంద్ర సమీపంలో ఉన్న ఎల్లమ్మ కుంట చెరువులో పూడిక తీత ముసుగులో మొరం త వ్వేస్తున్నారు. మట్టిని పక్కకు నెట్టి లోపల ఉన్న మొర్రం ను తవ్వుకుంటూ విచ్చలవిడిగా విక్రయించుకుంటున్నారు. ఎ లాంటి అనుమతులు లేకుం డా అధికారుల కళ్ళుగప్పి అక్ర మార్కులు విచ్చల విడిగా త వ్వేస్తున్నారు. విశాలమైన చె రువును బొందల గడ్డగా మారుస్తున్నారు. బయట మార్కె ట్లో మొర్రంకు కుంటున్నా రు. ఇచ్చోడ మండల కేంద్రా నికి ఉన్న ఏకైక చెరువును నా శనం పట్టిస్తున్నారు. ఇటువ్య వసాయ (ఇరిగేషన్) అధికారు లు కానీ, అటు రెవెన్యూ అధి కారులు కానీ, కనీసం మైనింగ్ అధికారులు కూడా ఏమాత్రం పట్టించు కోకపోవడం చర్చనీ యాంశంగా మారింది. మొర్రం తవ్వకాలకు అధికారుల అను మతులు తప్పనిసరిగా తీసు కోవాల్సి ఉంటుంది. అయినప్పటికీ కొందరు గుత్తేదారులు ఎలాంటి అనుమతులు లేకుం డా అక్రమంగా మొర్రం తవ్వ కాలు జరుపుతూ బహిరం గం గా విక్రయించుకుంటున్నారు. ఈ అక్రమార్కులకు కొందరు రాజకీయ నాయకుల అండ దండలు అందించడం వల్ల వి చ్చలవిడిగా మొర్రం తవ్వకా లకు ఎగబడుతున్నారు. అధి కారులకు ఈ విషయం తెలిసి నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అను మానాలు వ్యక్తం అవుతు న్నా యి. ఇందులో అధికారులకు కూడా వాటాలు ఉన్నట్లు ఆరో పణలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులు చేసినా అధికారు లు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ మొర్రం తరలిస్తూ లక్షలాది రూపాయలను గుత్తే దారులు సొమ్ము చేసుకుంటు న్నారు. ప్రభుత్వాని కి ఎలాం టి రాయల్టీలు మాత్రం చెల్లిం చకుండానే విచ్చలవిడిగా మొర్రం తవ్వకాలు జ రుపు తూ విక్రయించుకుం టున్నా రు. గతంలో ఇచ్చోడ మండల కేంద్రంలో ఉన్న బోడ గుట్ట వ ద్ద కూడా ఇలాగే మొర్రం త వ్వుతూ ఆ గుట్టను పూర్తిగా కరిగించారు. ఆ గుట్టను తవ్వి ప్రకృతి అందాలు చెడ గొట్టా రు. దీనిపై ఈ గుట్ట వ్వకాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్ల డంతో అక్కడ నిలిపివేశారు. తిరిగి ఈ గుత్తేదా రుల కన్ను ఎల్లమ్మ కుంట చెరువు పై ప డింది. ఎల్లమ్మ కుంట చెరువు ను పూర్తిగా తవ్వుతూ బొంద ల గడ్డగా మారుస్తున్నారు. చె రువులో మట్టి పూడుకుపోయిందని, ఆ మట్టిని తరలిస్తు న్నామని భూకాయిస్తూ మట్టి ని పక్కన పెట్టి మొర్రం తవ్వకాలు జరుపుతూ విక్రయిం చుకుంటున్నారు. గతంలో ఇ దే చెరువులో మొర్రం తవ్వకా లు జరపడం వల్ల స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చే యడంతో కొంతకాలం నిలిపివేశారు. మళ్లీ తిరిగి యధావి ధిగా మొర్రం తవ్వకాలు జరు పుతున్నారు. ఏజెన్సీ మండల కేంద్రంలో ఈ అక్రమ ముర్రం తవ్వకాలు పెద్ద



ఎత్తున దు మారం రేపుతున్నాయి. ఏజె న్సీ మండల కేంద్రం సమీ పం లో , ఇచ్చోడ శివారంలో అం దులో అసైన్డ్ భూముల్లో ఈ తవ్వకాలు జరపడం చర్చ నీ యాంశముగా మారింది. ఇ క నైనా అధికారులు వెంటనే ఎల్లమ్మ కుంట చెరువులో అక్ర మంగా జరుగుతున్న మొర్రం తవ్వకాలను నిలిపివేయాల ని స్థానికులు కోరుతున్నారు.

# 4.53 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

సదుపాయాలను విస్తరించడానికి అదనంగా 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. కాగా, భారత ప్రధాని నరేంద్ర మోదీతో అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ భేటీ అయ్యారు. అనంతరం ఈ పెట్టుబడి ప్రకటన వెలువడింది. "భారత్‌లో అమెజాన్ భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించాను. ఆయనతో భేటీని చాలా ఆస్వాదించాను. ఇండియాలో అమెజాన్ దశాబ్దం క్రితం అడుగుపెట్టింది. అప్పటి నుంచి వినియోగదారులకు, విక్రేతలకు, డెవలపర్‌లకు, స్టార్టప్‌లకు, సంస్థలకు సేవలు అందిస్తున్నాం. కానీ ఇది మా ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమే. రానున్న ఐదేళ్లలో భారత్‌లో మేము 48 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నాం. అందులో ఏఐ, క్లౌడ్ రంగంలోనే అమెజాన్ మొత్తం పెట్టుబడిలో 21 బిలియన్ డాలర్ల వరకు ఉంటుంది" అని అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ పేర్కొన్నారు. 2030 నాటికి 3.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇవ్వడం, 80 బిలియన్ డాలర్ల ఈ–కామర్స్ ఎగుమతులను సాధించడం, 1.5 కోట్ల చిన్న వ్యాపారాలకు, 4 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ ప్రయోజనాలను అందించాలని యోచిస్తున్నాం. భారత్‌లో అమెజాన్ 2010 నుంచి ఇప్పటివరకు 40 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. అలాగే గతేడాది చివర్లో 2026- 2030 మధ్య కాలంలో భారత్‌లో మరో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించాం. అయితే ఈ రోజు ఆ పెట్టుబడి మొత్తాన్ని 48 బిలియన్ డాలర్లకు పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచవ్యాప్తంగా ఒక ముఖ్యమైన క్లౌడ్, ఏఐ కేంద్రంగా మారుతోందని అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. ఇండియాలో ఉన్న భారీ డిమాండ్ కారణంగా తాము క్లౌడ్, ఏఐ రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగిస్తున్నామని ప్రకటించారు. అమెజాన్ పెట్టుబడిలో గణనీయమైన భాగం మార్కెట్‌ప్లేస్ వ్యాపారానికి సంబంధించినదేనని చెప్పారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

# ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు

మొదటిపేజీ తరువాయి..

'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదు. మీరు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల నుంచి యాజమాన్యాలు వసూలు చేయొద్దంటే కళాశాలను వారు ఎలా నడుపుతారు? రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బ్జడెట్ కేటాయించారు? పెండింగ్ బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారు?' అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ ఆగస్ట్ 15లోపు బకాయిలు చెల్లిస్తామని బదులిచ్చారు. అలా జరిగితే తమ పిటిషన్లు కూడా వెనక్కి తీసుకుంటామని ప్రైవేట్ కళాశాలల తరఫు న్యాయవాది చెప్పారు. ఇదే అంశంలో విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. విద్యార్థుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అటు ప్రభుత్వం, ఇటు కళాశాలల యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారన్నారు. ఈ బకాయిలతో విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోర్టును కోరారు. మంగళవారం అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పారు. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది.

# ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి..

శాశ్వత సంపూర్ణ వైకల్యం లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఈ పథకం ద్వారా ఉద్యోగులకు ఆర్థిక అండ లభిస్తుందన్నారు. కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాకుండా.. నెలనెలా ప్రభుత్వ రికార్డుల ద్వారా జీతం పొందే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. తమ కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ఆపద వస్తే ఆ కుటుంబం రాత్రికి రాత్రే రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు. ఉద్యోగులు కేవలం జీతగాళ్లు కాదు, వారి కుటుంబాలకు ఈ ప్రభుత్వం ఒక పెద్ద దిక్కుగా ఉంటుందని నమ్మకం కలిగించడమే మా లక్ష్యమని భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు 15 లేదా 20వ తేదీ వరకు రాకపోవడం వల్ల ఉద్యోగులు పడిన ఇబ్బందులను భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో ఇళ్లు, వాహనాలు, పిల్లల చదువుల కోసం ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఇన్‌స్టాల్మెంట్స్ (ఈఎంఐలు) కడుతున్నారు. సకాలంలో జీతాలు రాకపోతే వారి అకౌంట్లు బ్యాడ్ అకౌంట్స్‌గా మారి సిబిల్ స్కోర్ దెబ్బతినేది. మా ప్రభుత్వం రాగానే ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి గారు 'ఉద్యోగుల హక్కులను కాపాడాలి' అని గట్టిగా నిర్ణయించుకుని, ఒకటో తేదీ నాడే జీతాలు ఇచ్చేలా కఠినమైన ప్రణాళికను అమలు చేశారని అన్నారు. ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో కోరుతున్న హెల్త్ కార్డ్‌ల సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ద్వారా ఉద్యోగులందరికీ పూర్తి స్థాయిలో 'క్యాష్‌లెస్' (నగదు రహిత) వైద్య సేవలు అందించేలా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, దీనివల్ల ఆరోగ్య భద్రత మరింత మెరుగవుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్ కార్డులపై సన్నబియ్యం, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా రూ. 1,11,116 ఆర్థిక సాయం వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ సంక్షేమ ఫలాలను చిట్టచివరి లబ్దిదారునికి చేర్చడంలో డెలివరీ మెకానిజంగా ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే వారి కుటుంబ సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకుందని కొనియాడారు. ఈ బీమా పథకం నమోదుకు ముందుకు వచ్చిన బ్యాంకర్లకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సుదూర విజన్‌కు అనుగుణంగా, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం సమష్టిగా, చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎ రేవంత్ రెడ ÷–డి, మంత్రులు పొన్నంప్రభాకర్, పొంగులేటి, అజారుద్దీన్, వివేక, సిఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# బోనం సమర్పించి-మొక్కు చెల్లించి..

జన్నారం,జూన్25(ప్రజాజ్యోతి): జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో గురువారం గ్రామ దేవత పోచమ్మ బోనాలను ఘనంగా



నిర్వహించారు. ఇంటికో బోనం చొప్పున ఊరంతా మహిళలు నెత్తిన బోనాన్ని ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.డప్పు చప్పులతో మహిళలు నెత్తిన బోనాలతో పోచమ్మ వద్దకు బయలుదేరి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలతో మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచు బొంతల నాగమణి మల్లేష్ ఉపసర్పంచ్ లింగన్న, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

మొదటిపేజీ తరువాయి..




కల్పించడం, అదే సమయంలో నకిలీ లేదా అక్రమ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి ఈ సవరణలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ పక్రియపై కావాలనే అపోహలు సృష్టిస్తూ, ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇటువంటి సవరణలు జరిగాయని గుర్తుచేసిన కేంద్రమంత్రి, ఇప్పుడు దీనికి రాజకీయ రంగు పులమడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులూ లేని పారదర్శకత కోసం ప్రజలు కూడా ఈ '÷ూఎఖీ' పక్రియలో భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967